REGD. NO. A. 40 విడిప్రతి 0-2-0 15-4-55 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 27 ; మేనేజింగు ఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు, సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ; సంచిక 15

# పాకిస్థాన్ పాలకవర్గపార్టీ ముస్లింలీగ్ పతనం!

## ఆ దేశ రాజకీయాలలో లీగేతరుల ప్రాధాన్యం హెచ్చుతున్నది

### స్వాతంత్ర్యయోధులైన ఖాన్‌సోదరులే పాకిస్థాన్ రక్షకులనే భావం

స్వరాజ్యసిద్ధి అనంతరం ఎనిమిదేండ్ల నిమ్మట నేడు పాకిస్థాన్ అనిశ్చితమైన రాజకీయ పరిస్థితులను ఎదుర్కొంటూవుంది. అంతరంగికంగా దేశరాజకీయాలలో వున్న విచ్ఛిన్నకర ధోరణులు పెరిగిపోతున్నాయి. ఖాన్ సోదరులు విడుదల గావించబడడం, గత ఆక్టోబరులో డా. ఖాన్ సాహెబ్ పాకిస్థాన్ మంత్రివర్గములో చేర్చుకోబడిన తరువాత అక్కడి పరిస్థితులు చక్కబడతాయని దేశభక్తులందరూ సంతోషించారు. కాని గత మాసంరోజులుగా పాకిస్థాన్‌లో ఏర్పడిన రాజ్యాంగ పరిస్థితి పాకిస్థాన్ రాజకీయ స్వరూపాన్నే మార్చివేస్తున్నది.

పశ్చిమ పాకిస్థానుకు ముఖ్యమంత్రిగా డా. ఖాన్ సాహెబ్ నియమించబడడం రాజకీయ స్వరూపం మారుతున్నదనడానికి ప్రబల నిదర్శనం. ఈ నియామకం, ముస్లింలీగు సంస్థ రద్దుకు నాంది వాచకం. తూర్పు పాకిస్థాన్‌లో ఫజుల్ హక్, సుహ్రావర్దీల ఐక్యసంఘటన ముస్లింలీగ్‌పై మొదటిదెబ్బతీసింది. దాని తరువాత పాకిస్థాన్ గవర్నర్ జనరల్ గులాం మహమ్మద్ పాక్ రాజకీయాలలో వ్యక్తిబలాన్ని సుస్థిరం చేసుకోడంతోటే ముస్లింలీగు ప్రతిష్ట మట్టిపాలైంది. ఖ్వాజా నజీముద్దీన్‌ను బర్తరఫ్ చేయడం, సంపూర్ణంగా ముస్లింలీగ్ నిండియున్న రాజ్యాంగ పరిషత్తును రద్దుచేయడం, మహమ్మదాలీ మంత్రివర్గం పునర్నిర్మాణం జరగడం, అందులో ముస్లింలీగు కానివారు అధికసంఖ్యాకులుగా మంత్రివర్గంలో చేరడం యివన్నీ ముస్లింలీగును దెబ్బతీయడానికి తీసుకున్న చర్యలే కదా! పశ్చిమ పాకిస్థాన్ ముఖ్యమంత్రిగా డా. ఖాన్ సాహెబును నియమించడం, ఆ మంత్రివర్గంలో ముస్లింలీగేతరులకే ప్రాధాన్యత వుండనుండడం ముస్లింలీగ్ పతనానికి కడపటి చర్యగా వుంటుంది.



డాక్టర్ ఖాన్‌సాహెబ్

పాకిస్థాన్‌లోని నేటి రాజకీయ వాతావరణంలో ముస్లింలీగులో బలంలేకయున్న మిస్. ఫాతిమా జిన్నా, అబ్దుల్ ఖయ్యూంఖాన్, మహమ్మద్ యూసఫ్ ఖాన్ దౌలతానా, సర్దార్ రాబ్‌నిష్టార్ వంటి ప్రముఖులను పాకిస్థాన్ రాజకీయ రంగం నుండి నిష్క్రమింపచేయడానికి కృషి జరుగుతున్నదట. ఈ స్థితి కొనసాగుతుందో లేదో తెలియదు, కాని దానిని నిరోధించేశక్తి వారికిలేదు.

ఇండియా విభజన ఎంతగా యిష్టపడకపోయినప్పటికీ అదంతా పాతకథ. ఖాన్ సోదరులు ఎంతగా వ్యతిరేకించినప్పటికీ, జిన్నా పాకిస్థాన్ అనే సౌధాన్ని నిర్మించగలిగాడు. కాని నేడు జరిగేదేమంటే, స్వరాజ్యసిద్ధి అనంతరం ఖాన్‌సోదరులు, జిన్నా నిర్మించిన పాకిస్థాన్ సౌధం కుప్పకూలిపోకుండా కాపాడడం తమ దేశభక్తియుత కర్తవ్యంగా భావించడం జరుగుతున్నదట.

● మిగత 12 పేజీలో


## డర్బీ లాటరీ టిక్కెట్లు

మంచితరుణము! మించిపోవును!!
(ముగింపు 25-4-55 తేది)
డ్రా॥ 21, 23-5-55 తేది.
రేసు 25-5-55 తేది.
మీ అదృష్టమును అహ్వానింపుడు.
మొదటి బహుమతి రు 700000/-
టిక్కెట్టు 1-కి రు. 14-0-0
ది హాస్పెటల్ ట్రస్ట్ 1940 లిమిటెడ్
(ఐర్లండు) వారి గ్రాండ్ నేషనల్.
డర్బీ, కేంబ్రిడ్జి షైరులలో
మావద్ద టిక్కెట్లు కొని
గెలుపొందినవారు.
23-3-53 తేది ఓలేటి వెంకటసుబ్బయ్య, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు రు. 1500/-
22-10-53 తేది కె. కరుణాకర, సంతపేట, నెల్లూరు రు. 1500/-
29-5-54 తేది ఆర్. రామచంద్రయ్య, ట్రంకురోడ్డు, నెల్లూరు రు. 22498/-
22-10-54 తేది రావులపాటి మోహనరావు, ఆచారివీధి, నెల్లూరు, రు. 5000/-
22-10-54 తేది చిన్న సుబ్రహ్మణ్యం, సంతపేట, నెల్లూరు రు. 5000/-
22-3-55 తేది మునగాల శేషయ్య, సంతపేట, నెల్లూరు రు. 133-12-3
టిక్కెట్లు కావలసినవారు క్రింది అడ్రసులో పొందవచ్చును.
కోకా గోవిందరావు & సన్సు
(ఏజంట్లు: ది డర్బీ, ఐరిష్ హాస్పిటల్సు స్వీప్‌స్టేక్-డబ్లిన్, ఐర్లండు)
10/85, అంజనేయస్వామివీధి,
సంతపేట – నెల్లూరు.


# ఆంధ్రశాసనసభ స్పీకరుగా శ్రీ నల్లపాటి?

మంత్రుల పెంపకం విషయం యింకా మూలపడింది. యిద్దరిని క్రొత్తగా నియమించే మాటఖాయం గాని, వారు ఎవరు, ఎప్పుడంటే ప్రశ్నలకు సమాధానం దొరకడంలేదు.

కాంగ్రెసు హైకమాండు యీ మంత్రివర్గ విస్తరణకు వ్యతిరేకంగా వున్నదని పత్రికలలో వార్తలు వచ్చాయి. ఇది ఆధారంలేనిదిగా ప్రకటించబడిన వార్తగా కనబడలేదు. ప్రస్తుతానికి అగ్రనాయకుల అభిప్రాయం అదేనట. ఇక ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఢిల్లీకిపోయి, యిక్కడున్న సాధకబాధకాలను నివేదించి, పెంపకానికి వారి సమ్మతిని పొందవలసివుంటుంది. సాధారణంగా హైకమాండు దీనికి సమ్మతించబోరు. బహుశా గోపాలరెడ్డిగారు యీ రెండవ వారంలోగాని ఢిల్లీకి పోలేకపోవచ్చునట.

* * *

తిమ్మారెడ్డిగారు మంత్రిగావడం ఖాయమని యీ వారంలో కర్నూలునుండివచ్చిన వార్తాపత్రికలు ప్రకటించినవి. కాని తిమ్మారెడ్డిగారికి అవకాశముండకపోవచ్చునని రాజకీయవర్గాలనుండి వ్యక్తమవుతున్నది. బహుశా మంత్రికి కేటాయించిన యింటిని తిమ్మారెడ్డిగారు ఖాళీచేయకుంటుండడంలో, తిరుగా మంత్రి



శ్రీ నల్లపాటి వెంకటామయ్య
పాతస్పీకరే క్రొత్తస్పీకరు?

వర్గంలో చేరేఅవకాశముండబట్టే అదివరకే చేసివుంటారని, అనుకోడానికి అవకాశమేర్పడింది.

* * *

ప్రకాశంగారి ప్రభుత్వంలో మంత్రులుగా వున్నప్పుడు కేటాయించబడిన యిళ్లను తిమ్మారెడ్డిగారు, కోటిరెడ్డిగారు యింకా ఖాళీచేయకుండడం కోసమేనట. ఇది క్రొత్తమంత్రులకు ఏర్పాటుచేయబడ్డా, పాతవారు ఖాళీచేయనందున, వీరు ప్రభుత్వ అతిథిగృహంలోనే వుండవలసివస్తున్నది. ఒకవేళ వీరు తిరుగా మంత్రులుగా నియమింపబడే అవకాశమున్నదని ఆశించి అట్టిపెట్టుకున్నారంటే, ఆ పదవులు లభించినపుడు ఎటూ యిళ్లుఏర్పాటు చేస్తారుగదా!

ఆదర్శప్రాయంగా వుండవలసిన పెద్దలు, యిలాంటి చిన్నవిషయాల్లో పొరపాటుపడడం ప్రజలదృష్టిలో సంకుచితంగా కనబడుతుంది.

* * *

ఆంధ్ర శాసనసభ తొలిసమావేశం యీ నెల 22 తేదీ యేర్పాటు చేయబడింది. శాసన సభ్యుల అభిమతానుసారంగా యింత సమీపములో ఏర్పాటుచేయడం ముదావహం.

యీ సమావేశం నిర్వహించే కార్యక్రమాల్లో ముఖ్యమైనది స్పీకరు యెన్నిక. దీనికి కూడా చాలమంది ప్రయత్నిస్తున్నట్లున్నది. కాని పాతస్పీకరు నల్లపాటి వెంకటామయ్యగారు తిరుగా శాసనసభకు యెన్నికయ్యారు కాబట్టి, వారిని గాకుండా మరొకరిని ఎన్నుకోవలసిన అవసరములేదనే అభిప్రాయం ప్రబలంగావున్నది. కాబట్టి, వెంకటామయ్యగారే స్పీకరుగా ఎన్నుకోబడవచ్చునని వినవస్తున్నది. మరొకవర్గం శ్రీ కడప కోటిరెడ్డిగారిని

● మిగత 12 పేజీలో

రోలు పగిలినా లిద్దె బిగిసింది! ★ ★ ★ ★ ★

# ఎలక్షన్ పరాజయంపై కమ్యూనిస్టులసంతృప్తి

## ప్రజలు అర్థంచేసుకోలేరని అంకెల గారడీతో మోసం!

ఆంధ్రఎన్నికలలో తమ పరాజయానికి కమ్యూనిస్టుపార్టీ అనేక కారణాలు చెప్పి "రోలుపగిలినా లిద్దెబిగిసింది" అనేధోరణిలో సంతృప్తిని వెల్లడించింది.

కమ్యూనిస్టుల పరాజయానికి వారుజెప్పిన కారణాలు ఎంతఅసమంజసంగా వాస్తవికతకు దూరంగావున్నయో శ్రీ జి. సి. కొండయ్యగారు యీ దిగువవ్యాసంలో పరిశీలిస్తున్నారు.

మాజీ కమ్యూనిస్టు కాబట్టి, వారి "గోత్రాలు" పూర్తిగా తెలుసుకున్నవ్యక్తి కాబట్టి, యీ విషయంలో కొండయ్యగారి విమర్శ చదువదగివుంటుంది.

—సం. జ. రై.

ఆంధ్రా ఎలక్షన్లలో కమ్యూనిస్టుల ఘోర పరాజయానికి కారణాలేవో పరిశీలించుటకు ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ, కేంద్ర కమ్యూనిస్టు కమిటీ చాలా రోజులపాటు సుదీర్ఘమైన చర్చలు జరిపాయి. ఈ చర్చల పర్యవసానంగా వెలువడిన సమీక్షలు, తీర్మానాలు, పత్రికా ప్రకటనలు సత్యాన్ని కప్పిపుచ్చి నిరాధారమైన ఆరోపణలు, బుకాయింపులు, క్రిందపడ్డా పైచేయి నాదే అనే విధంగా ప్రజలను, వారి కార్యకర్తలను మోసగించుటకు ప్రయత్నం చేయబడింది.

### భ్రమలు

ఎన్నికల సమయంలో, "విజయం మనదే" నని, "ఇది — యిదియాలో కాంగ్రెసుపాలన అంత్యకాలం" అని, 1955 మార్చినెలలో కర్నూలులో గోండారెడ్డి ఖుకజాసైన, 1957 లో రాబోవు జనరల్ ఎన్నికల అనంతరం ఢిల్లీలో లాల్ ఖిల్లామీద ఎర్ర పతాకం ఎగుర వేస్తామని, ఆంధ్ర ముఖ్యమంత్రిగా శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, ఇండియా ప్రధానిగా అజయఘోష్ ప్రభుత్వ అధ్యక్ష్యం వహించబోతున్నారని ఏవేవో ప్రచారాలు, ప్రజలతో అల్లిబల్లి, కొన్ని విరుచుకు తిరిగిన కాకలు కమ్యూనిస్టు పెండలు అగ్రనాయకులవరకూ, ఎన్నికలలో ప్రజలిచ్చిన తీర్పునాలా దిగ్భ్రమ చెందారు. ఫిబ్రవరినెల అంతిమ వారంలో కాంగ్రెసు ఫ్రంట్ విజయం తథ్యమని విదేశీ పెండలు పత్రికలు భావిస్తూవుండిన సమయంలో కూడ గాలి మాటలతో పుంఖానుపుంఖాలుగా కమ్యూనిస్టు పెండలు, రాష్ట్ర నాయకులు,

శ్రీ జి. సి. కొండయ్య

వారి దినపత్రిక "విశాలాంధ్ర", అఖిలభారత కమ్యూనిస్టు నాయకులూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకులు పామీదత్తు, హారీపాలిట్ లకు కూడ కనువిప్పు కాలేదు.

### కాంగ్రెస్ వాదుల వింత మనస్తత్వం

కమ్యూనిస్టుల ఆనాటి ప్రకటనలు, వ్యాస్తవారిని పిచ్చివారి జాబితాలో చేర్చే వింత మనుష్యుల అర్థం కాకడంలేదు ఉదాహరణకు: "ఆంధ్ర ఎన్నికలలో మీరు సాధించిన ఘన విజయానికి, సెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గ పాలనా యంత్రాంగంపై మీరు పొందిన గొప్ప విజయానికి హృదయపూర్వక అభినందనలు" అని పామీదత్తుగారంటే— (20—2—55 తేది న్యూ ఏజ్ పత్రిక చూడండి.)— "ఆంధ్రలో మీ ఘనవిజయం ప్రపంచశాంతికి సోషలిజానికి ఒక మైలు రాయి" (13—2—55 న్యూ ఏజ్ పత్రిక చూడండి) అని హారీపాలిట్ సందేశం పంపారు. 26—2—55 తేది "విశాలాంధ్ర"లో మొదటి మూడు పోలింగుల్లో 92 సీట్లు వచ్చాయని, యింకా జరగవలసిన పోలింగుల్లో 40 స్థానాలవరకూ రావచ్చునని ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు ప్రకటిస్తూ, "కాంగ్రెసు కూట

మిని పరాభూతం చేసిన ప్రజానీకానికి కమ్యూనిస్టుపార్టీ ధన్యవాదాలర్పిస్తోంది" అనేశారు కూడాను. అంతటితో వారి ప్రకటన పూర్తి కాలేదు. తెలుసంఖ్య తేడాతో అన్యధిక మెజారిటీతో తమను ప్రజలు గెలిపించారని భ్రమించి, యింక మిగిలింది తమచేతికి మంత్రిపదవులు రావటమేననీ, అవి రాకుండా అడ్డుకొంటున్న ఢిల్లీ కేంద్ర ప్రభుత్వం ఏదో కుట్రపన్నుతున్నదని భ్రమపడి మరోసారి ధ్రువపడ గంటుకేసి ఎన్నికలలో ప్రజలిచ్చిన తీర్పును నిరాకరించి కూడ్బు పాకిస్తానులోవలె ఆంధ్ర ప్రజలు చెప్పిన గవర్నరు ఏకవ్యక్తి నిరంకుశపాలన రుద్దాలని కాంగ్రెసు నాయకులు కుట్ర పన్నుతున్నారని, ఆ కుట్రను భగ్నం చేయుటకు, పోరాడుటకు ప్రజలు సంసిద్ధులు కావలెనని పిలుపు కూడా యిచ్చారు. ఎన్నికలయాపొద్దుయా ఇక శెక్స్ ప్రారంభం కానుంది. 1—3—55 తేది "విశాలాంధ్ర" లో "విజయదుందుభి" అని సంపాదకీయం వ్రాస్తూ, అందులో "నిన్న జరిగిన ఎన్నికల ఘట్టం పూర్తయింది. వివిధ నియోజకవర్గాలలో ఆంధ్ర ప్రజలు తమ ఓటింగు స్వేచ్ఛను కాపాడుకొన్నందుకు, భూ

### కమ్యూనిస్టుల ఓటమిపై వివిధాభిప్రాయాలు

ఓట్ల లెక్కింపు పూర్తయి, ఫలితాలు బయటపడ్డ తర్వాత కమ్యూనిస్టునాయకులు, కొన్ని పత్రికల అభిప్రాయాలతో పరిశీలిందాం. "ఆంధ్ర ఎన్నికలలో పొందిన ఘోర పరాజయాలు దురాత్ముల విస్మయాలనుచేసి దిగ్భ్రమకు గురిచేశాయి. మొట్టమొదటగా కమ్యూనిస్టుల ఆధ్వర్యాన ప్రజా ప్రభుత్వం ఆంధ్రలో ఏర్పడుతుందని ఎదురుచూచిన ఇతర రాష్ట్రాల ప్రజలకు ఆశ్చర్యాన్ని, ఆఘాతాన్ని కలిగించింది." అట్లనే 6—3—55 "భారతజ్యోతి" పత్రికలో ఒక ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు "అసెంబ్లీలలో కాలంపృథాపుచ్చకుండా యిక మానివేయాల"ని చెప్పినట్లు వార్త వచ్చింది. కమ్యూనిస్టు కాంటపారి కరెంటు పత్రిక బ్లిట్జ్ ఆంధ్రఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకొనివుండి "ఆంధ్రాలపై ఆరుణతార ఆవిర్భవించబోతుంది. కాంగ్రెసు నిర్మూలమై పోబోతుంది. పి సూర్య నారాయణ. ఎస్. కె. పాటిల్ గాని కాంగ్రెసును రక్షించలేరు.

# దామాషా ప్రాతినిధ్యమైతే మెజారిటీ వస్తుందా?

స్వామ్య బెదరింపులను, అడ్డంకులను ఎదుర్కొని కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించడంలో ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు వారికభినందిస్తున్నాము." అని వ్రాసి, ఎన్ని ఆటంకాలున్నా కూడదు ఎన్నికలు స్వేచ్ఛగా జరిగాయని ప్రకటించారు. సంపాదకీయం చివరన "నేడు ప్రజానీకానికి కమ్యూనిస్టుపార్టీ అండదండలుంటాయని హామీయిస్తున్నాం. త్వరలో నే ఆంధ్రదేశంలో ప్రజారాజ్య స్థాపన తథ్యం" అని కమ్యూనిస్టు నాయకులు తమ వింత మనస్తత్వాన్ని ప్రదర్శించుకున్నారు. ఇట్టి రిపోర్టుల ఆధారంచేసికొని ప్రపంచ వ్యాప్తంగా వారి అనుచరులు పొంగిపోయారు.

ఈ విధంగా కమ్యూనిస్టులు ఆకాశానికి ఎక్కించిన గుట్టా లెన్నో వున్నాయి. కమ్యూనిస్టుల యీ పట్టి ఏ పరకలో పడకొండ వరో! అవన్నీ యిక్కడ ఏకరువు పెట్టడం అసందర్భం. వారి వింత మనస్తత్వాన్ని నిరూపించుటకు మరో ఉదాహరణ చూడుము. 1949 లో కమ్యూనిస్టుపార్టీ సాయుధ పోరాట కార్యక్రమం చేపట్టినప్పుడు, "విముక్తి సైన్యం భారతదేశం నడిబొడ్డు అయిన తెలంగాణా నాలుకలను విముక్తిచేసి, యావత్ భారతదేశాన్ని హస్తగతం చేసుకొనుటకు ముందుకు సాగుతూ వుంది" అని ఇండియా కమ్యూనిస్టు నాయకులు రిపోర్టులు సమర్పించారు. వాటిని ఆధారం చేసుకొని "కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఎర్రసైన్యాలు భారతదేశాన్ని విముక్తిచేయుట యింకెంతో కాలంపట్టదు" అని మాస్కో రేడియో ప్రచారం చేసింది. బ్రిటిష్ కమ్యూనిస్టు నాయకులు హారీపాలిట్, పామీదత్తులు కేబిల్స్ ద్వారా భారత కమ్యూనిస్టులకు అభినందనలు కూడ తెలియ చేశారు.

కాంగ్రెస్ పరాజయాన్ని నిర్ధారించింది." అని 1—1—55 తేది సంచికలో వ్రాసింది. బ్లిట్జ్ పత్రిక రెండు నెలలతర్వాత 5—3—55 తేది సంచికలో "ఇండియా 'యీరోస్' అని చెప్పబడుతున్న కమ్యూనిస్టు కోట అయిన ఆంధ్రలో కమ్యూనిస్టుల పరాజయానికి మిత్రులూ శత్రువులూ అనేక కారణాలు చెప్పవచ్చు. కానీ ఆంధ్ర ఎన్నికలు సిద్ధాంత సంఘర్షణ అనరాదని చెప్పవచ్చు. ప్రజలు క్షేమంకోసం స్థిరమైన సిద్ధాంతాన్ని తీసుకోవటం జరుగుతుందని, మాస్కో పెకింగ్ లు యిందుకోసం కమ్యూనిస్టులు ఎందుకూ పనికిరానిదనం అన్నట్లు చెప్తున్నారు. దీనికితోడు కమ్యూనిస్టులు అసెంబ్లీలోను - పార్లమెంటులోను చేసిందేమీ లేదు. వీరు మూడుమూడాలుగా చీలిపోయి ఒకరినొకరు దుయ్యబట్టుకొంటూ పరస్పర వైరుధ్యాలతో అంతరంగికంగా పార్టీలోవున్న లీడర్లు కమ్యూనిస్టుపార్టీని చెల్లాచెదరు చేశాయి" అని వ్రాసింది.

### తర్వాత ?

ఏదేమో ఆశలు, కోర్కెలతో వునికేసిన కమ్యూనిస్టుపార్టీ సాధారణ సభ్యులు, కొందరు ప్రజలు కమ్యూనిస్టు అభ్యర్థుల ఘోర పరాజయాన్ని చూసి నా తా రు లై పోయ్యారు; నిశ్చేష్టు లయ్యారు. "ఏమిటి చెయ్యటం?" "యీ ఓటమికి ఏమిటి కారణం ఎట్లా?" అని ఆలోచిస్తూ తమ నాయకుల విశాలాంధ్ర ఆకాశాన్నికెక్కిన కమ్యూనిస్టు పార్టీ సభ్యులను, ప్రజలను గారడీచేసి మోసం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం కమ్యూనిస్టుపార్టీయొక్క కేంద్ర కమిటీలో యింతవరకూ ఒక్కసారైనా, ఒకసారిపైనా అనుకుంటూ వస్తున్నారు

● కొరకు 11 పేజీలో

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణడిపో

మా "ధనలక్ష్మి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, దుర్బలత్వం, వణుకు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ... మాత్రమే వాడుడు.

వ్యాధినివరణ తెలుపుడు - యింతకుముందే వాడినది పత్రికలందు లేదు.

ఒక వారముకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు

"ఆయుర్వేదశేఖర" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాతనివారణ (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని [రిజిష్టర్డు]

పిల్లల లివర్ అండ్ ప్లీను వ్యాధులను నివారించును

డాక్టర్. పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం 85254 రు.

బ్రాంచి- 7, సాతంగపాణికోవెల తూర్పువీధి - కుంభకోణము

ఈ అన్ని మందుల షాపులలోను దొరకును

మల్హార్ సమాధానానికి చిరంజీవి జవాబు

# బి. ఎన్. బంగారుపాప

## మానవ దౌర్బల్యానికి మనోహర్ పాత్ర ఒక నమూనా

8-4-55 జమీన్ రైతులో నేను మల్లీశ్వరి సమీక్షపై వ్రాసిన విమర్శ చదివి, మల్హార్ గారు నా వాదానికి ఆశ్చర్యపోయారు. ఒక్కటే ప్రశ్న వేశారు. "అసమంజసంగా వుంది ఏమిటి? నేను వ్రాసిన సమీక్షా? లేక బి. ఎన్. భక్తిశ్రీగా కపోవడమా?". దీనికి జవాబు నా విమర్శలో లేవుంది. వారి సమీక్ష ఎంత అసమంజసంగా వుందో తెల్పడానికే ఆ వ్యాసం వ్రాయటం జరిగింది. ఇక బి. ఎన్.

### దుష్ప్రూరు చిరంజీవి

[illegible]

వారిని పాత్రీకరించడం జరిగింది. [illegible] మనోహార్ కూడా తన తండ్రితో గట్టిగా మాట్లాడను, [illegible] మనోహార్ తండ్రితో "[illegible]" అని [illegible] పెట్టాడు. తండ్రితో అంతకన్నా ఎక్కువ ఒక్క మాట మాట్లాడడు. ఇది మనోహార్ [illegible] తన దుర్బల హృదయానికి, [illegible]

[illegible]



సారథివారి 'రోజులు మారాయి' లో వహీదా రహమాన్ ఏరువాక నృత్య సన్నివేశం

[illegible]

బంగారు పాప

## ప్రేక్షకుల అభిప్రాయాలు

### I

మల్లీశ్వరి, బంగారుపాప చిత్రాలను పోల్చడంలో మల్హార్ [illegible] చిరంజీవి గారు [illegible]

[illegible]

నెల్లూరు —అనంత పద్మనాభరావు

### 2

[illegible]

(10 పేజీలో)

[illegible]

(10 పేజీలో)

## చీనీ ఫలసాయం

యిజారాకు యివ్వబడును

నాయుడుపేట కోళపాటి స్వీకోర్డు ఫిర్కా దగ్గర యుండు వెంకటగిరి శ్రీ రాజాగారి చీనీతోట ఫలసాయం వేలంపాటకు యిజారాకు యివ్వబడును. సుమారు 3 లక్షల కాయలు కాయ గలవు. వివరాలకు క్రింది వారిని కలుసుకొన వచ్చును. మరి 3 లక్షల కాయలు ఫలించ కూడా యున్నది.

—జె. సూర్యప్రకాశరావు,

రాజవీధి - వెంకటగిరిటవున్,



## కావలెను

అనుభవముగల లెఖగుమాస్తాలున్ను, సేల్సుమేనున్ను స్టావీడి ఫ్యాక్టరీకి అవసరము. పెరాపన్ - వానగజిటిడ్ - అపీనర్లకు మొదటి ప్రాధాన్యం. వలయువారు వివరములకు: మహమ్మద్ ముర్తుజా హుసేన్ - ప్రొప్రయిటరు - స్టావీడిఫ్యాక్టరి నెల్లూరువారిని నేరులో కనుగొనవచ్చును.

మ. ము. హుసేన్ — నెల్లూరు



## మిద్దెయిల్లు అమ్మకం

నెల్లూరు మూలపేట మహాలక్ష్మమ్మవీధి (31-వ వార్డు) యందు వుండు సిటీకవరి, ఎలెక్ట్రిసిటీ అమర్చిన 13 అంకణముల మిద్దె-పెంకుటిల్లు కట్టుబడిన్ని, 22 అంకణముల ఖాళీగా యున్న దిన్ని విక్రయించబడును.

—వి. పద్మావతమ్మ,

C/o వి. వి. రమణయ్య,

సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు - బుచ్చిరెడ్డిపాళెం.



అందాన్ని—ఆనందాన్ని

రెంటినీ యివ్వగలదు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు

నగల వర్తకులు

చిన్నబజారు — నెల్లూరు.


## పంచాంగం

అశ్వని కార్తె

తే 13-4-1955 దీ రాత్రి 4 గం|| రక్షా॥ మొదలు అశ్వని కార్తె ప్రవేశం. అర్ధజలరాశి—

ఏప్రెల్ తిథులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 16 | శని | నవమి | రా | 12-44 | గం. ని. |
| 17 | ఆది | దశమి | రా | 1- 4 | ,, |
| 18 | సోమ | ఏకాదశి | రా | 12-55 | ,, |
| 19 | మంగళ | ద్వాదశి | రా | 12-15 | ,, |
| 20 | బుధ | త్రయోదశి | రా | 11- 5 | ,, |
| 21 | గురు | చతుర్దశి | రా | 9-29 | ,, |
| 22 | శుక్ర | ● అమావాశ్య | రా | 7-28 | ,, |

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి


# జమీన్ రైతు

15—4—1955 :: శుక్రవారం

శ్రీ మన్మథ చైత్ర బహుళ అష్టమి


## పంటలధరలు తగ్గుదల

గత రెండువారాలుగా పంటల ధరలు ఆకస్మికంగా పడిపోవడం గురించి రైతులు - ప్రభుత్వం ఇరువురు ఆందోళన జెందారు. పంటల ధరల తగ్గుదలకు కారణాలపై పలువురు వివిధాభిప్రాయాలను ప్రకటిస్తున్నారు. ఆహార ధాన్యాల విషయంలో అనుకూలమైన వాతావరణ పరిస్థితులవల్ల ఇండియా స్వయంసమృద్ధిని సాధించిందిగాని అధికోత్పత్తి సాధించబడలేదు. ఆ దృష్ట్యా పంటల ధరల తగ్గుదలకు అనివార్యమైన వేరే కారణాలుండాలి.

1948-1953-54 సంవత్సరాల మధ్య పారిశ్రామిక, వినిమయ వస్తువుల కనుగుణ్యంగా ధాన్యంధరలుకూడా పెరిగినమాట వాస్తవమే. కనిష్టస్థాయికంటె ధరలు పడిపోతాయనే భీతే యీనాటి ఆందోళనకు కారణం. నేటికంటుల ధరలు యిప్పటికింకా, కనిష్టస్థాయికంటే దిగజార లేదన్నందుకు సంతోషించ వలసిందే. ప్రజల చేతుల్లో డబ్బు-తక్కువగా వుండగా, హెచ్చు సరుకులు మార్కెట్‌లోకి వస్తున్నందున ఆహార ధాన్యాలు పడిపోతున్నాయి. మధ్యతరగతి, సామాన్యప్రజల్లో ఆదాయాన్ని మించిన ఖర్చులవల్ల, వారు వాడకం తగ్గించుకోవడం జరుగుతున్నది; కొనుగోలుశక్తి క్షీణిస్తున్నది. నేటి పంటల ధరలతగ్గుదలకు, ఆర్థిక సమస్యలకు అవినాభావ సంబంధముంది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగినప్పుడే, సరుకులను వాడుకొనగల స్తోమత ప్రజలకు లభిస్తుంది.

అట్లని, ప్రజల ఆర్థిక స్థితిగతులు బాగుపడేవరకు పంటల ధరల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం తగదు. పంటల ధరలు హీనంగా పడిపోతే దేశంయొక్క ఆర్థిక విధానమే కల్లోలం కలిగిస్తుంది. అప్పుడు ప్రభుత్వ పునర్నిర్మాణ ప్రణాళికలు సాగవు. కావున పంటల ధరలు పతనంకాకుండా ప్రభుత్వం తక్షణం చర్యలు ఉపక్రమించాలి. ఈ సందర్భంలో ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖామంత్రి సూచనలు ఆమోదయోగ్యంగా వున్నాయి. వివిధ రకాల పంటల ధరలను, రైతుకు గిట్టుబాటు అయ్యే విధంగా, స్థిరీకరించడం అత్యవసరం. కాని మణుగు బియ్యం-రు 11 లు చాలా హీనమైన ధర. ఇది రైతుకు గిట్టుబాటు కాదు. మణుగు బియ్యం ధర కనీసం రు. 14 లుగా వుంటేనే రైతుకు గిట్టుబాటౌతుంది. దీనిని కనీస ధరగా నిర్ణయించడం ప్రభుత్వ ధర్మం. కనిష్టస్థాయికన్నా పంటల ధరలు తగ్గిన ప్రాంతాలలో ప్రభుత్వం తను ఏజెంట్లద్వారా ప్రత్యక్షముగా ధాన్యం కొనవలసియుంటుంది. నేడు దేశంలో వివిధరాష్ట్రాలమధ్య రవాణా నిర్బంధాలను తొలగించి స్వేచ్ఛావ్యాపారాన్ని అనుమతించాలి. ఎరువులు, వ్యవసాయ పనిముట్ల ధరలనుకూడ తగ్గించుటకు ప్రభుత్వం పూనుకోవాలి.

వీటితోబాటు గ్రామాలలో ప్రభుత్వ గిడ్డంగులను పెంటనే నిర్మించి, ధాన్యంకొనుగోలు చేయాలి. దీనితోబాటు గ్రామాలలో పరపతి సంఘాలను, ఫిర్కాలకో రూరల్ బ్యాంకులను స్థాపించి రైతులకు విరివిగా పరపతి సౌకర్యం

## —జనవాణి—

ఈ శీర్షికక్రింద వివిధ సమస్యలనుగూర్చి పాఠకులు చర్చించవచ్చు. తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. వ్యక్తిగత దూషణలకుమాత్రం యిది వేదిక కాదు. —సం. జ. రై.

### సోమశిల ప్రాజెక్టు

ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నందికొండ నిర్మాణానికి పూనుకొనుట, తుంగభద్ర ఎగువకాల్వ - కంకిధారల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేగలమని ప్రకటించడం ముదావహం. కాని నెల్లూరుజిల్లాకు వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యమైన సోమశిల ప్రాజెక్టు ప్రస్తావన వారి ప్రకటనలో లేకపోవడం విచారకరం.

నందికొండతోపాటు, సోమశిల ప్రాజెక్టు కూడా నెల్లూరుజిల్లాకు చాల అవసరమైనది. నందికొండవల్ల జిల్లా వుత్తర తాలూకాలు, నెల్లూరు డెల్టా పోను, మరొకటి అనుకుందాం నెల్లూరుజిల్లాలో పొలాలకు నీరు యివ్వాలనే కోర్కెను ప్రభుత్వం గుర్తించినా, దక్షిణంగా వుండే మెట్టతాలూకాలలో 2 లక్షల ఎకరాలుమాత్రమే సాగులోకి రావచ్చు. గోదావరినీరు వస్తాయనుకున్నా, అది యిప్పట్లో జరిగేది కాదు. జరిగినా దక్షిణ తాలూకాల్లో మాగాణీక్రిందకు మార్చబడేట్లు 8 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని నమ్మకేమి.

అందువల్ల సోమశిలవద్ద రిజర్వాయరు నిర్మించి, పడమటి కొండల వరుసన రాపూరు, వెంకటగిరి పొన్నమీదుగా కాలువ త్రవ్వితే నిత్యం తిండి కొరతతో బాధపడే వెంకటగిరి, రాపూరు, సూళ్లూరుపేట, ఆత్మకూరు తాలూకాలలో కొంతభాగం, గూడూరుతాలూకాతో కలసి 5 లక్షల ఎకరాలకుపైగా మాగాణీగా మారుతుంది. ఈ రిజర్వాయరువల్ల ఎవ్వరికీ ఎట్టి నష్టమూలేదు. ఇదేజిల్లా గ్రామాలు ముంపుకు గురికావలసిన అవసరంలేదు. తక్కువ వ్యయముతో, ఎక్కువ వుపయోగాన్నిచ్చే ప్రాజెక్టు యిది. సోమశిల ప్రాజెక్టుయొక్క అవసరము, దాని వివరాలు తెలిసిన గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా సోమశిల రిజర్వాయరు వివరాలు ఏకరువుపెట్టవలసిన అవసరం లేదు. నందికొండ నిర్మాణానికి వెంటనేపూనుకొని, తుంగభద్ర ఎగువ కాల్వ, కంకిధార సోమశిల రిజర్వాయరులను పంచవర్ష ప్రణాళికలో చేర్పించాలని కోరుతున్నాను.

జిల్లా ప్రజలు రాజకీయ విభేదాలతో నిమిత్తంలేకుండా, దీనికి ఆందోళన చేయాలని కోరుతున్నాను.

నెల్లూరు —గంగా రమణయ్య

* * *

సోమశిల ప్రాజెక్టు అవసరాన్నిగూర్చి గంగా రమణయ్యలాంటి కమ్యూనిస్టులు యీనాటికైనా గుర్తించినందుకు సంతోషించవలసిందే. నందికొండవల్లమాత్రమే శ్రీకృష్ణ తెలుగు రాష్ట్ర రాయలసీమ ఆదేశాలతో, జిల్లా కమ్యూనిస్టులు ముందులానికి అవసరమైన సోమశిల ప్రాజెక్టు విషయం విస్మరించారు. ఈనాడు దానికొరకు ఆందోళన చేయడానికి సిద్ధపడుతున్నారు. గాఢంగా రాపూరు, వెంకటగిరి తాలూకాల్లో కావ్యమైన కరువు పరిస్థితులను చూడగట్టుకోడానికి కమ్యూనిస్టులు యీనాడు సోమశిల ప్రాజెక్టు కొరకు ప్రారంభించినట్లుంది. శ్రీ గోపాలరెడ్డి, రామచంద్రారెడ్డి ప్రభృతుల కృషితో సోమశిలప్రాజెక్టు కమిటీ పేరుతో ఒక సంఘం ఏర్పడి దానికొరకు తీవ్రంగా పనిచేస్తున్నది. కమ్యూనిస్టులుకూడా ఆ సంఘ కృషికి తోడ్పడమస్తే సంతోషిస్తాం. —సం. జ. రై.

★

### జమాబందీ వాయిదా

ఏప్రెల్, మే నెలలలో జరుగవలసిన జమాబందీలను జూలైకి వాయిదావేస్తూ ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ వాయిదా వేసినందుకు దీనివలన ఏర్పడే సాధకబాధకాలను ఆలోచించివుండవలసింది. దురదృష్టవశాత్తు ప్రభుత్వ ప్రకటనలో అట్టి వివరాలేమీలేవు.

భూమిశిస్తు సాధారణంగా కిందికి మూడు నెలల మధ్య వసూలుచేస్తారు. పత్తరువులు లేకుండా మెట్టభూములలో నీటి పైరుచేయడం; బంజర్లు, పోరంబోకులు, చెరువుగట్లు దున్నడం; చెరువుక్రింద ఒకపైరుచేయడం అదిపోతే మరొకటి వాడడం — యివి సాధారణంగా జరుగుతుంటవి. సంవత్సరం పొడవునా గ్రామోద్యోగుల దున్న కిస్తీలు, స్థానిక అధికారులు నిర్ధారించిన అపరాధములు, అధిక వసూలు యిన్నిటిని వినయాలు జమాబందీ ఆఫీసరుకు స్వయంగా చెప్పుకుంటారు. నిజానికి జమాబందీ చాల వుపయోగకరమైంది. గ్రామ ప్రజలు తమ యిబ్బందులనుగూర్చి వున్నతాధికారికి విన్నవించుకొనే అవకాశం యిది. అక్రమ శిస్తులు, అపరాధాల విషయం జమాబందీ ఆఫీసరుకు చెప్పుకుంటే, ఆ ఆఫీసరు అట్టివి అవుదేయించడమో, రమిషన్ యిప్పించడమో జరుగుతుంది. అలాంటి వుపయోగకరమైన జమాబందీని వాయిదావేయడం ప్రజలకు తీరని నష్టం కల్గిస్తుంది.

జూలైలో జరుగుతుందిగదా అని ప్రశ్నించవచ్చు. కాని ఒకసారి అధికశిస్తులు, అపరాధాలు చెల్లించినప్రజలు తర్వాత వాపసు పొందడానికి చాల యిబ్బందులు పడవలసి వస్తుంది. అందువల్ల యధాప్రకారంగా జమాబందీ జరిగేటట్లు చూడవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లా వీలుకానియెడల మాములు భూమిశిస్తు మినహా, తిరువజా స్తీలు, అపరాధములు, సుస్తీలు జమాబందీ జరుగువంతవరకు ఆపుదలచేస్తూ వుత్తరువు చేయవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయమై ప్రజాసంఘాలు కలెక్టర్లవద్దకు రాయబారములు పదుపుకూ, ముఖ్యమంత్రిగారికి తెలిగ్రాములు పంపించవలసిందిగా కోరుతున్నాను.

జమాబందీ జరిగేవరకు పెనాల్టీలు, తిరువజాస్తీ తదితర అపరాధముల వసూల్లు ఆపుదల చేస్తూ వుత్తరువులేయవలసినదిగా కోరుతూ ఈ విషయమై శ్రీ జె. వి. కొండయ్యగారు అక్రమ

● 9 పేజీలో

# ఆసియా మహాసభలో కమ్యూనిస్టుల నాటకం!

## ముందు, కొందరు కాంగ్రెస్‌వాదుల పొరబాటు: ప్రధాని చికాకు

రష్యా ప్రతినిధివర్గంలో ఆచార్య రంగా, అనంతశయనం గారలు—గార్డియన్‌షిప్పు బిల్లు—హిందూకోడ్ వ్యతిరేక సమావేశం—రాజకీయ పెన్షన్లు—పునాది నుంచి ప్లానింగు—ప్రజాసోషలిస్టుపార్టీ భవితవ్యం—గోవాలో ప్రజలపై దమన నీతి—

### కమ్యూనిస్టుల "ఢిల్లీ ప్రదర్శనం"

గతవారం ఢిల్లీ ఆసియా మహాసభనుగురించి మా కలకత్తా వ్యాఖ్యానం పొరపాటు. ఈ మహాసభ వెనుక కమ్యూనిస్టుల అదృశ్యహస్తం వుందన్న విషయం గ్రహించలేకపోవడం, ప్రసిద్ధ కాంగ్రెసు నాయకురాలు శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ సారథ్యసంఘ అధ్యక్షురాలుగాను, శ్రీ యస్. కె. పాటిల్ వంటి కాంగ్రెసు పార్లమెంటుసభ్యులు సారథ్యసంఘ సభ్యులుగా వుండడం, ఢిల్లీ మునిసిపల్ సంఘం యీ మహాసభ ప్రతినిధులకు పౌరసన్మానం యివ్వడం, ప్రధాని నెహ్రూ ప్రతినిధులను ప్రత్యేకంగా కలుసుకుంటారని, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ వారికి స్వాగతమిస్తారని, సాహిత్యఅలితకళా సమితులు ప్రతినిధుల గౌరవార్థం సన్మానాలు జరపడంలాంటి మహాసభ కార్యక్రమంజాబితా, పొరబడడం జరిగింది. కాని యీ మహాసభ ప్రతిపాదన, నిర్వహణా కమ్యూనిస్టు శాంతి సంఘ సమావేశంలో ప్రాదుర్భవించడం, మహాసభకు ప్రతినిధులుగా రష్యానుండి ప్రముఖ కమ్యూనిస్టులు ఇల్యాఎహరన్‌బర్గ్, టిఖనోవ్, చైనానుండి లడా కమ్యూనిస్టులు కో మో రో పాల్గొనడం — యివన్నీ కూడా యిది కమ్యూనిస్టుల ప్రదర్శనం అని తేలిపోయింది. కాంగ్రెసు పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ సమావేశంలో నెహ్రూ యీ కమ్యూనిస్టుల ప్రదర్శనం గురించి విసుగుచెందడం, పిమ్మట కాంగ్రెసు సభ్యులు సభా కార్యక్రమంనుండి విరమించడం జరిగింది. సర్వాధికారంతో బాండుంగ్‌లో సమావేశం కానున్న ఆఫ్రికా—ఆసియాసభపై ఢిల్లీ ఆసియా సభ తీర్మానాల ప్రభావం ప్రసరింపజేసేందుకు కమ్యూనిస్టులు పన్నిన రహస్యపథకమే యీవారం ఢిల్లీలో జరిగిన ఆసియా ప్రదర్శనం.

* * *

—ఈవారంలో—

## మనదేశం

### రష్యాకు, పార్లమెంటు ప్రతినిధివర్గం

రష్యా సుప్రీం సోవియట్ ఆహ్వానంపై రాజ్యసభ ఉపాధ్యక్షులైన శ్రీ యస్. వి. కృష్ణమూర్తిరావు నాయకత్వాన రష్యా పర్యటనకు వెళుతున్న నిరాజ్ చమన్‌లాల్, ఆచార్య రంగాగారు తదితర భారత పార్లమెంటు ప్రతినిధివర్గానికి మా శుభాకాంక్షలు. ఈ ప్రతినిధివర్గంలో స్వతంత్ర జాతీయాభిమానులున్నారు కాబట్టి రష్యాలోని వారి మూడువారాల పర్యటనలో రష్యానుగురించి కేవలం పొగుడుతున్న "భూతలస్వర్గ" నిజస్వరూపాన్ని వారు పరిశీలించి వాస్తవవిషయాలను లోకానికి వెల్లడించగలరని ఆశిస్తున్నాం.

* * *

### వచ్చే జనరల్ ఎన్నికలకు ఏర్పాట్లు

వచ్చే జనరల్ ఎన్నికలు 1956 ఆఖరులో గాని 1957 ప్రారంభంలోగాని ప్రారంభం కావలసివున్నాయి. ఆంధ్ర, తిరువాన్కూరు కొచ్చిన్, పెప్సూ రాష్ట్రాలలోతప్ప అన్ని రాష్ట్రాల్లోను శాసనసభ ఎన్నికలు జరుగుతాయి. పై మూడురాష్ట్రాలతో సహా అన్ని రాష్ట్రాలలోను పార్లమెంటుసభ్యుల ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలకు సంబంధించి ప్రజాప్రాతినిధ్యం చట్టంలో గాని, దాని రూల్సులోగాని ఆచరణలో కష్టసాధ్యమైనఅంశాలు కొన్నివున్నాయి. తిరువాన్కూరు - కొచ్చిన్, ఆంధ్రఎన్నికల నిర్వహణ అనుభవాలను దృష్టిలోనుంచుకొని, వచ్చే నెలారంభంలో జరుగనున్న ఎన్నికోద్యోగుల సమావేశం ఎన్నికల నిర్వహణలోని లోటుపాట్లను సవరించవలసివుంది. వచ్చే ఎన్నికలకు యిప్పటినుంచే పూర్వ్యపరాలున్నందుకు ప్రధాన ఎన్నికోద్యోగి సుకుమార్ సేన్‌ను అభినందించక తప్పదు.

* * *

### గార్డియన్‌షిప్

గతవారం అనేకరోజులపాటు పార్లమెంటులో చర్చల అనంతరం హిందూ మైనారిటీ & గార్డియన్‌షిప్పుబిల్లు శాసనంగావించబడడం హర్షణీయం. హిందూకోడ్ సవరణలో యీ బిల్లు ఒక భాగం మాత్రమే. ఈ బిల్లుప్రకారం మైనరుయొక్క సహజమైన గార్డియన్లు తలిదండ్రులే. మైనరు రామాసామాత్యాని కోర్టు పర్మిషన్ లేకుండా ఆ మైనరు క్షేమంకోసం తనఖాపెట్టినా, లేక అమ్మినా, ఆదుమానం పెట్టినా, మైనరు తర్వాత దానిని ఆక్షేపిస్తే చెల్లదు. తలిదండ్రులతర్వాత పోషకుడు తదితరులు మైనర్లకు పర్సనల్ గార్డియన్‌లుగా వుండవచ్చుగాని, చట్టరీత్యా కోర్టు నియమిస్తేతప్ప మైనర్లఆస్తిపై వారికేలాటి పెత్తనం యివ్వబడదు. సాధారణంగా గార్డియన్లు మైనర్ల ఆస్తులవిషయంలో కొంత స్వార్థపూరితంగా వ్యవహరించడం, మైనర్లు పెద్దవారలయి కోర్టులకువెళ్ళి తమహక్కుల్ని సంరక్షించుకోవడం — యిదో పెద్ద వ్యవహారసమస్య అయినందున మైనర్ల విషయంలో ప్రభుత్వంచూపిన శ్రద్ధ ప్రశంసార్హం. కాని మైనరు క్షేమంకోసం ఏడవ తల్లిదండ్రులకుకూడా కోర్టుల దిక్కుందని ఎవరు గురిచేయరు — తల్లిదండ్రులకు తమబిడ్డల మైనరు సహజ క్షేమం విషయం గూర్చి ఉన్నవని ప్రాణంలేనాటికూడా లేకపోలేదు. పార్లమెంటుసభ్యులెవరన్నట్లు, తల్లిదండ్రుల
[illegible]

## తెలుసుకోండి

★ కేరళలో కేరళ 2301 క్యాపిటలిస్ట్ ప్రాజెక్టు ప్లానులున్నాయి. వీటిక్రింద 32,957 గ్రామాలు, 2 కోట్లు 40 లక్షల ప్రజలు వున్నారు.

★ ఇకపోతే జాతీయ విస్తరణ ప్రణాళిక క్రింద 608 బ్లాకులు పనులు జరుపుకుంటున్నాయి. ఈ అభివృద్ధి స్కీములలో 66,33: గ్రామాలు, 4 కోట్ల 18 లక్షలమంది ప్రజలు చేరివున్నారు.

★ 1954 డిసెంబరు ఆఖరువరకు కమ్యూనిటీ ప్రాజెక్టులక్రింద ప్రభుత్వానికి 11 కోట్ల 2 లక్షలరూపాయలు ఖర్చయింది. ఇదిగాక ప్రజలు 4 కోట్ల 77 లక్షలు విరాళాలిచ్చారు.

★ 1954 ఆఖరుకు జాతీయ విస్తరణ కార్యక్రమాలమీద ప్రభుత్వానికి 2 కోట్ల 46 లక్షలు ఖర్చుకాగా, ప్రజలు 2 కోట్ల 71 లక్షలు విరాళాలిచ్చారు.

★ మనదేశంలో మాత్రం, 1955 జనవరిలో 14,22,000 టన్నులసరుకులు బుక్ చేయబడినాయి. అదే 1954 జనవరిలో 12,46,000 మాత్రమే బుక్ చేయబడ్డాయి.

★ 1954 లో మనదేశంలో 22 క్రొత్త రైల్వేస్టేషన్లు తెరువబడ్డాయి.

గోవాప్రాయిన ఆస్తిలేని మైనర్లవిషయం ప్రభుత్వం ఆలోచించివుంటే ఎంతో బాగుండేది.

* * *

### హిందూకోడ్ వ్యతిరేక సదస్సు

ఇండియా ప్రభుత్వం తలపెట్టిన హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణను ప్రతిఘటించేందుకు హిందూ సనాతన వాదులు ఢిల్లీలో సదస్సు జరపడం విచారకరమైన విషయం. ప్రభుత్వం చేస్తున్న చట్టాలు హిందువుల సంస్కృతిని విధ్వంసం చేసేస్తున్నాయనీ, హిందూ సాంప్రదాయక ధర్మాలను అధికారంలో వున్న పార్టీ తమ రాజ్యబలంతో మార్చుతున్నాయని రాధా వినోదపాల్, కృష్ణస్వామయ్యంగారలు చేసిన విమర్శ సమంజసంగాలేదు. మానవ చరిత్రలో "పరిణామం" సహజలక్షణం. చరిత్ర ప్రవాహంలోపడి కాలగమనంతోపాటు మానవుల వారి సాంప్రదాయాలు మారుతూ వుంటాయి.

(రెండవ 8 పేజీలో)

# హైదరాబాద్ భూసంస్కరణలు

శ్రీ చుండి జగన్నాథం

కాశ్మీరుతర్వాత గొప్పగా భూ సంస్కరణ జరిగింది. హైదరాబాద్ స్టేట్‌లో కేవలి పేరు మంచి ఒక ప్రఖ్యాతి కలిగింది. నిజానికి, కాశ్మీరులో ఈ మార్పుల రాజకీయపూర్వకమే, హైదరాబాదులో యిందు విషయమై ప్రయత్నం జరుగుతూవచ్చింది. కాగా, ప్రస్తుతం జరుగుతూ జరుగుతున్న, జరుగనున్న భూ సంస్కరణ భాగములను గురించి ఎవరికి తోచినట్లు వారు టీకాతాత్పర్య సహితంగా మాట్లాడుతున్నారు.

కొందరిదృష్టిలో హైదరాబాదు పాలిటిక్స్ అనగా హైదరాబాద్ భూసంస్కరణ. మరి కొందరిదృష్టిలో ఇవి కొంపలంటుకొట్టే సంస్కరణలు. ఇంకా కొందరి దృష్టిలో ఇవి ఆదర్శములో గొప్పవైనప్పటికీ వీటిని సిద్ధంచేసిన వారి సంకల్పశుద్ధినిగూర్చి సందేహించేవారిటికీ. అమలు జరగడంలో లాభంనంటే నష్టమేకలిగింది. సూక్ష్మంగా పరిశీలించిన కొందరి అభిప్రాయంలో మాత్రం సంస్కరణలు విధిగా వచ్చినవి గాని, ఆశించిన ఆటంకములు కలిగి కలుగవలసినంత లాభం కలుగలేదు.

కేంద్రంనిమిగత వేరు స్టేట్లలో భూసంస్కరణ ప్రతిపాదనలకాని ప్రయత్నం వుండదు. ఒక ప్రక్కనుంచి శాసనం ఏదో ఒకవిధంగా అమలు జరుగుతున్నది. వెంటవెంటనే కర్తవ్యభ్రష్టతలు జరుగుతూ వున్నవి.

ఇంతకూ ఈ సంస్కరణ నిజస్వరూపమేమిటి? ఈ ప్రశ్నకు జవాబు తెలిసినంతవరకు సమాధానం ఇచ్చి దానికి ప్రయత్నంచేస్తాను.

మొట్టమొదటి విషయం — ఒక పెట్టుబాటు స్థూలంగా తెలిసే సంగతి ఏదనగా భూస్వామ్యం వికేంద్రీకరింపబడినది. ఎక్కువ భూమి వుంచుకోవడం నష్టదాయకం, కష్టసాధ్యం, అని భూస్వామి తీర్మానించుకున్నాడు.

రెండవసంగతి:- దున్నకం స్వయంగా చేయని లేక చేయించని భూస్వామి ఇకమీదవుండడా? అనగా absentee landlord మాయమవుతాడా? అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టం. పెద్ద భూస్వాములకంటే, మధ్యస్థులు ఎక్కువగా absentee landlordism పద్ధతిని కవులుకు పొందించడంద్వారా క్రమేపి చినట్లు కన్పిస్తున్నది.

పై ఒత్తిడివలన భూశాసనంలో క్రొత్తగా వచ్చిన మార్పులలో కవులుపద్ధతి బాగా దెబ్బతింది. ఈ శాసనావళి ప్రప్రథమ లక్ష్యం కవులు పద్ధతిని రూపుమాపుటే అని ప్రకటితమైవుండెను. ఇందుకు కారణం, విస్తారంగా లంకానుండి కవులు పద్ధతి ఇక్కడ వుంటూ వుండి. దానివలన కవులుపత్రం అధికంగా కవులు అందువల్ల సంక్లిష్టం అల్పంగా, ప్రభుత్వానికి ఎక్కువగా లేక, వుంటూ వున్నారు. అది విలగడదలవేపిస్తుల అంతలోననూ కూడా అన్యాయమంటుగా, అల్పమైన పద్ధతి బలాన్ని

(రెండవ 8 పేజీలో)

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
(స్థాపితం — 1923)
ప్రధానకార్యాలయం—మచిలీపట్టణం
3 సంవత్సరముల క్యాష్ సర్టిఫికెట్లు
మా బ్యాంకియొక్క అన్ని బ్రాంచీల యందును మూడు సంవత్సరముల క్యాష్ సర్టిఫికెట్లు జారీ చేయబడుచున్నవి. ప్రతి రూ. 89/-ల డిపాజిటుకు మూడు సంవత్సరముల అనంతరము రూ. 100/-లు యివ్వబడును.
వివరములు బ్యాంకియొక్క ఏ ఆఫీసు నందైనను తెలుసుకొనవచ్చును.
వితేశ్వరపు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., సి. ఏ. ఐ. ఐ. బి.,
జనరల్ మేనేజరు.

# నెల్లూరు వుత్తరాలు

—విమర్శకుడు—

మనికెందుకుమతాతత్వం

సెషన్సు కేసు

ఓట్లు ఇవ్వనివారిపై నిర్బంధం

# ఓట్లివ్వనివారిపై పగసాధించవద్దు; ప్రేమించండి!

## పోట్లపూడిలో కుప్పదగ్గం

10–4–55 తేది అర్ధరాత్రిలో మెన్నటి ఎలెక్షనులో కాంగ్రెసుకు తీవ్రంగా కృషిచేసిన కనుమూరు రామచంద్రారెడ్డిగారి 8 పుట్లయ్యే కుప్పను దగ్ధం చేశారు.

ఈ సందర్భంలో పోలీసురిపోర్టులో కనుమూరు కృష్ణారెడ్డి పేరు సూచించారట. కృష్ణారెడ్డి కమ్యూనిస్టుదేవతను ఆరాధించే పెద్దమనిషి.

గోపాలరెడ్డిగారికి ఎదురుగా నిల్చిన కమ్యూనిస్టు అభ్యర్థి కోడూరు బాలకోటారెడ్డి ఉన్న ఊరిలో నేయీసంఘటన జరగడం బాలయ్యకు అవమానం గాదా?

పెద్ద విందు

పంచాయితీవ్యవహారాలు

పెదపుత్తం ఎన్నికలు

పశువుల దొంగతనాలకు శిక్షలు

మెయిల్ ప్రమాదం తప్పింది

దంపూరు కేసు

వీరారెడ్డిసత్రం

సంతాపము

# చెప్పులచోరీకి 6 నెలలు, 3 గో తాలనేరానికి 3 నెలలు శిక్షలు

ఇనమడుగువారికి సలహా

నగరంలో సినిమాలు

# పంచాయితీవ్యవహారాలు

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిరాక

చిల్లర దొంగతనాలు


నెల్లూరు వెంకటేశ్వరలో

నేడే చూడండి





...సారథీ చిత్రం...

రోజులు మారాయి

నవయుగ రిలీజ్

...ప్రొడ్యూసర్...
సి.వి.ఆర్. ప్రసాద్

...డైరెక్టర్...
తాపీ చాణక్య


నీటిమట్టం

# మెయిల్ ప్రమాదం తప్పింది

అపి – ఇపి

బజారు ధరలు

బంగారు వెండి ధరలు

## జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | 6—8—0 |
| అర్ధ సంవత్సరం చందా | 3—8—0 |
| విడి ప్రతి | 0—2—0 |


## నెల్లూరు సబ్ కోర్టులో

O. S. 249 of 53. E. P. 323 of 54

పెనుబల్లి శేషారెడ్డి ... — వాది

(1) లక్కిరెడ్డిపాటి దశరథరామిరెడ్డి వగైరాలు ... — ప్రతివాదులు.

వాదికి రావలసిన సొమ్ముకు షెడ్యూలు:-

ఈ కేసులో ఇందుకింద వివరింపబడిన ప్రతివాదుల తాలూకు షెడ్యూలు దాఖలా భూములు 20-6-1955 తేదీన నెల్లూరు జిల్లా కోర్టువద్ద బహిరంగముగా వేలము వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరు జిల్లా డిస్ట్రిక్టు కోవూరు తాలూకా బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రారు పరిధిలో పెదపుత్తేడు గ్రామంలో ఈ కేసులో ప్రతివాదులకు హక్కు అనుభవములో యుండే భూముల వివరము:-

I నం 162 ను పట్టా గోరుదారుగాని సర్వే 417, ను 9-12 ట్లలో ఈ ప్రతివాదులకు హక్కు ను 4-86 ట్లకు:-

(1) తూర్పు ను 0-90 ట్లకు హద్దులు:- [తూ] వాగు [ద] మోచర్ల రామిరెడ్డి [ప] లక్కిరెడ్డిపాటి రామమ్మభూమి [ఉ] వాగు ఈ హద్దులలోని ను 0-90 ట్లు.

(2) తూర్పు ను 1-26 ట్లకు హద్దులు:- [తూ] లక్కిరెడ్డిపాటి రామమ్మభూమి [ద] మోచర్ల రామిరెడ్డిభూమి [ప] చిట్టమూరి ఈశ్వరమ్మభూమి [ఉ] వాగు ఈ హద్దులలోని ను 1-26 ట్లు.

(3) ను 0-60 ట్లకు హద్దులు:- [తూ] చిట్టమూరి ఈశ్వరమ్మభూమి [ద] మోచర్ల రామిరెడ్డి [ప] ఉప్పలపల్లి రామిరెడ్డి భూమి [ఉ] వాగు. ఈ హద్దులలోని ను 0-60 ట్లు.

(4) ను 0-80 ట్లకు హద్దులు:- [తూ] ఉప్పలపల్లి రామిరెడ్డిభూమి [ద] మోచర్ల రామిరెడ్డిభూమి [ప] లక్కిరెడ్డిపాటి రామమ్మ భూమి [ఉ] వాగు. ఈ హద్దులలోని ను 0-80 ట్లు.

(5) ను 0-70 ట్లకు హద్దులు:- [తూ] లక్కిరెడ్డిపాటి రామమ్మభూమి [ద] మోచర్ల రామిరెడ్డిభూమి [ప] శివారెడ్డిభూమి [ఉ] వాగు. ఈ హద్దులలోని ను 0-70 ట్లు.

I. 1 to 5 ఐటంలు సర్కారు పాటు రూ. 10,000—0—0 లు.

ఇందులో యుండే నానాజాతి ఫలవృక్షము లున్నూ, యావత్తు హక్కు బాధ్యతలున్నూ.

II. పదవ ప్రతివాదుడు కు సంబంధించి యుండు ఖాళీస్థలము హద్దులు:-

[తూ] మురాం శెట్టి వెంకయ్య ఖాళీస్థలం [ద] లక్కిరెడ్డిపాటి పోలిరెడ్డి ఇల్లు - ఖాళీస్థలం [ఉ] చిట్టమూరు సుబ్బారెడ్డి ఇల్లు - ఖాళీస్థలం. ఈ హద్దులలో మొత్తం 120 అంకణములు ఖాళీస్థలమున్నూ ఇందులో కట్టబడియుండు 7½ అంకణముల మిద్దెటిల్లున్నూ, 5 అంకణముల రాతిగోడతో కట్టబడియుండు పూరియిల్లున్నూ, 5 అంకణముల రాతిగోడలుగల పూరి పశువుల కొట్టమున్నూ, ఇందుకు అమర్చియుండు తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, కప్పు సామానులున్నూ, అనుభవములున్నూ, ఇందుకు సంబంధించిన యావత్తు హక్కు బాధ్యతలున్నూ.

సర్కారు పాటు రూ. 2500—0—0 లు.

రేబాల దశరథరామిరెడ్డి,
వాది అడ్వొకేట్.

# మనదేశం

(8-వ పేజీకొరవ)

కాలక్షేపం కేవల సంవత్సరాల నాటి హిందూ శాస్త్ర సిద్ధాంతాలు చెక్కుచెదరకుండా వుండాలని చెప్పడం నాగరిక లక్షణంగాదు. ఈ సనాతనులు చెప్పినట్లుగా హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణ చట్టాలవల్ల హిందూ సంస్కృతికి ఎలాంటి విఘాతమూ జరగలేదు. స్వార్థంతో కూడిన ఈ సనాతనుల దుష్ప్రచారానికి ప్రజలు లోను గాకుండా వుండడం అవసరం.

* * *

## రాజకీయ పెన్షన్లు

బ్రిటిష్ హయాంలో ప్రభుభక్తి పరాయణులకు ఇచ్చిన పింఛనులను ఆపివేయవలసిందని కాంగ్రెసు సభ్యుడు రాఘునాథ్ సింగ్ తెచ్చిన అనధికార తీర్మానం లోక్ సభలో వీగిపోవడం విచారకరం. అసలు ఈ విషయం పార్లమెంటు చర్చకురావలసి వచ్చియుండ వలసిందిగాదు. నేటి మన సంఘ జీవనంలో జమీందార్లు, జాగీర్దార్లు, ఇనాందారులు ఎట్లాగున్నారో అట్లానే అనుభవిస్తుంటే ఇంకా రాజకీయ పింఛన్లు పుచ్చుకుంటున్నారు. వీరంతా స్వాతంత్ర్య పోరాటాన్ని చెన్నపోటు పొడిచినవారే. స్వాతంత్ర్యయోధులు, దేశభక్తులెందరో దరిద్రంతో బాధపడుతూవుంటే వారికి రక్షణ ఇవ్వకుండా, విదేశీపాలకుల బంట్లుకు పింఛన్లు ఇవ్వడం హర్షణీయంగాదు.

* * *

## పునాదినుంచి ప్లానింగు

రెండవ పంచవర్ష ప్రణాళికా రచనలో ప్రభుత్వ దృక్పథంలో మార్పురావడం హర్షణీయం. ప్రథమ ప్రణాళిక ఆర్థిక వనరులను పరిశీలించకుండా రచించడం జరిగినందువల్లనే ప్రజల తక్షణావసరాలు గుర్తించడం జరగలేదు. రెండవ ప్రణాళిక విషయంలో పునాది నుండి గ్రామ, జిల్లా ప్రణాళికలు రచించడం, గ్రామాలకు, రివిన్యూ డివిజన్లకు అభివృద్ధి సంఘాలేర్పరచడం, ప్రభుత్వ దృక్పథంలో గొప్ప విప్లవకర పరిణామమని చెప్పక తప్పదు. గ్రామాలలో పంచాయితీబోర్డులే డెవలప్ మెంటు కమిటీలుగా పనిచేస్తూ విద్య, రహదారులు, ప్రజారోగ్యం, వ్యవసాయిక సదుపాయాల గురించి శ్రద్ధవహిస్తాయి. కాని ఈ సంస్థలకు అవసరమైన ద్రవ్యవసతి సేకరించడం ముఖ్య సమస్య. ప్లానింగ్ లో ప్రధానవిషయం, గ్రామాలలో వున్న వనరులను సర్వేచేసి ప్రజావసరాలకు ప్రయారిటీలు నిర్ణయించడం. వ్యవసాయోత్పత్తిని రెండింతలు పెంచడం, రోడ్లు వేయడం, బావులు త్రవ్వడంతోనే గ్రామాభ్యుదయం చేకూరదు. గ్రామంలో వుండే అంగ, ఆర్థికబలాన్ని సమీకరించి, సమన్వయ పరచి,

## కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. 78 of 38. I. A. 1379 of 54.

పెన్నారెడ్డి రాఘాకృష్ణారెడ్డి — పిటీషనరు.
నెల్లూరు కేశవరెడ్డివగైరా — రెస్పాండెంట్లు.

ఈ కేసులోని ఫైనల్ డిక్రీ రద్దుపరచవలసి పిటీషనరు పిటీషను దాఖలు చేసుకొన్నందున 4, 7, 9, 10, 12, 13 రెస్పాండెంట్లకు నోటీసు నిమిత్తం 18–4–55 తేదీకి వాయిదా వేయబడి యున్నది. అందులో పైన 10 గంటలకు సదరు రెస్పాండెంట్లు పై కోర్టుకు హాజరై వాదించుకొనవలసినది. గైరుహాజరైనచో సదరు రెస్పాండెంట్ల పరోక్షమందు పిటీషను తీర్మానించబడునని తెలుపడమైనది.

— శేషగిరి వెంకటసుబ్బయ్య.
పిటీషనరు ప్లీడరు.

గ్రామీణప్రజల జీవిత ప్రమాణాన్ని అభివృద్ధి చేయుటకు, అవిధంగా గ్రామ ఆర్థికాభివృద్ధికి పథకాలువేసినప్పుడే ఇండియాలోని 15 కోట్ల నిరుద్యోగుల సమస్య పరిష్కారమౌతుంది. వ్యవసాయేతర వృత్తులు, కుటీర, చిన్న పరిశ్రమలు, భారీగా గ్రామీణ గృహనిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడే రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రజాభిమానాన్ని పొందగలదు. అందుకు ప్రజల సహకారం లభించి, దేశం అభ్యుదయంవైపు త్వరగా చేస్తుంది.

* * *

## విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం

ఇటీవల కొన్ని సంవత్సరాలలో విద్యార్థులలో కానవస్తున్న క్రమశిక్షణారాహిత్యంగురించి పరిశీలించుటకేర్పడిన హైదరాబాద్ కమిటీ వారి ఎదుట పలువురు వక్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలు విచారకరములైనవి. అందులో ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ గారి ప్రకటన గమనార్హమైంది. నేటి విద్యార్థుల క్రమశిక్షణారాహిత్యం పాత క్రొత్త తరాల పోరాటమనీ, వయస్సుచెల్లినవారు కన్సర్వేటివ్ గా వుంటారనీ, యువకులు మార్పుకోసం పరితపిస్తుంటారనీ హుమయూన్ కబీర్ చేసిన సూత్రీకరణ అతిశయంగావుంది. నేడు యూనివర్సిటీలు, కళాశాలలు రాజకీయ సదస్సులుగా ఏర్పడి, విద్యార్థులతోడు ఉపాధ్యాయులు కూడ ఏదో ఒక రాజకీయ సిద్ధాంతానికి కట్టుబడిపోయివున్నారు. ఈ విషయం అలహాబాద్ యూనివర్సిటీ స్నాతకోత్సవ సందర్భంలో జరిగిన గలాటాలో బయటపడింది. విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం పోవాలంటే కాలానుగుణ్యంగా విద్యావిధానం సంస్కరించబడ్డప్పుడే సాధ్యంగాని, హుమయూన్ కబీర్ చెప్పినట్లు సమష్టి కుటుంబ విధానం విధ్వంసం చేయుడం ద్వారా దానిని పరిష్కరించబూనడం, రోగమొకటైతే మందొకటిచ్చినట్లుగా వుంటుంది.

* * *

## ప్రజాసోషలిస్టుపార్టీ భవితవ్యం

ఈ వారం ఢిల్లీలో సమావేశమైన ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఎంతో శ్రమ తీసుకొని సుదీర్ఘంగా పరిశీలించి ఆవడి కాంగ్రెసు చేసిన సామ్యవాద సమాజ తీర్మానం కాంగ్రెసు విధానంలో క్రొత్త మార్పేమీలేదని, సామ్యవాద పరిభాషను మసిబూసి అస్పష్ట ఆశయాన్ని గురించి ప్రకటించడం జరిగిందని చేసిన విజ్ఞప్తి సముచితంగాలేదు. సోషలిస్టు విదేశాంగ విధానాన్ని సమర్థిస్తూ, గ్రామ పరిశ్రమల నభివృద్ధిచేయాలని, భూసంస్కరణలు ప్రవేశపెట్టి గరిష్ఠ భూపరిమితులను నిర్ణయించాలని బ్యాంకులను జాతీయంచేయాలని, ఇండియాలోగల పరిస్థితులను దృష్టిలో నుంచుకొని సోషలిస్టుసమాజ నిర్మాణం జరగాలన్న ప్ర. సో. పార్టీ పాలసీకి, కాంగ్రెసు క్రొత్త పాలసీకి ఎక్కడా విభేదం కనిపించడంలేదు. అలాంటప్పుడు కాంగ్రెసు విధానాన్ని విమర్శించడం సమంజసంగాలేదు. విమర్శ సోషలిస్టు అశోకమెహతాగారి కంటే పార్టీ ప్రాణాంతకంచేసినట్లుగావుంది. నిర్దిష్ట కార్యక్రమంలేక పోవడం, దేశంలో సాంఘిక పరిణామమునకు పంగా సహాయకారమైన కార్యక్రమం రూపొందించుకోలేకపోవడం, పార్టీలో రాజకీయ నాయకుల ప్రాబల్యం ఎక్కువగా వుండటంవల్ల ఇటు కాంగ్రెసుకూ అటు కమ్యూనిస్టుపార్టీకి—మధ్యభవిష్యత్తులేని పరిస్థితిలో కనబడుతున్నది. ఈ వేదికమంచి నిస్వార్థ నాయకులుగల ప్రజాసోషలిస్టు పార్టీకి అవకాశమైన భవిష్యత్తుండేదేమో.

## గోవాఅధికారుల దౌష్ట్యం

గోవాలో పోర్చుగల్ అధికారులు గోవా దేశభక్తులపై జరుపుతున్న దౌష్ట్యాలు మితిమీరుతున్నాయి. అక్కడ భారీగా అరెస్టులు జరిపించడం, విచారణలేకుండా నిర్బంధం చేయడం, జైళ్లలోని సత్యాగ్రహులను క్రూరంగా చూడడం—ఎక్కువ అంతులేని కలిగిస్తున్నది. ఇండియాప్రభుత్వ విదేశాంగశాఖ కార్యదర్శి పోర్చుగీసు ప్రభుత్వానికి పంపిన నోట్ గోవా అధికారుల దౌష్ట్యాలకు నిదర్శనం కాదు. దీనివల్ల తీవ్ర పరిణామాలు కలగవచ్చు. గోవాజాతీయ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి సుధాతాయి నిరాహారదీక్ష పోర్చుగల్ అధికారుల దౌష్ట్యాలకు మరొక నిదర్శనం. ఇండియాప్రభుత్వం వెంటనే ఈ విషయంలో జోక్యం కల్పించకపోతే, గోవా దేశభక్తుల మనోనిబ్బరానికి విఘాతమేర్పడుతుంది. అవసరమైతే చిన్న సైనిక చర్యకు పూనుకోవడానికి ప్రభుత్వం వెనుదీయకూడదు.

## ═ భూసంస్కరణలు ═

(5 పేజీకొరవ)

ఆమూలాగ్రంగా భేదించాలనే సంకల్పం పోలీసు చర్య తర్వాత ఏర్పడిన 'ప్రజారాజ్యం' గలవారికి కలిగింది. హైదరాబాద్ కమిటీ భూసంస్కరణలపై గావించిన సిఫార సులలో ఆ భావం స్పష్టంగా ద్యోతకమైనది. దున్నేవానికే తప్ప ఇతరులకు భూమి వుండరాదనే నినాదమును సర్కారువారు ఈ స్టేట్ నలుమూలలా ఘోషింపజేసిరి. కాని, అఖిలభారత ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ వారి ఆదేశానుసారం చేసిన మార్పులతో, ఈ విషయంలో చెప్పుకోదగ్గ చర్య ఏమీ జరుగలేదు. కొందరు విమర్శకుల దృష్టిలో ప్రభుత్వంలో కలిగిన ఆ నినాదం కప్పా — వుండే వట; అందుచేత ఆ స్వప్నం సైన్యం దానిని సరించక తప్పిందిగాదట.

మొదటి సంగతి కౌలుదార్లను రక్షించడం ఈ శాసనంలోని ముఖ్యాంశంగదా. వారికి అట్టి రక్షణ వాస్తవంగా కలిగిందా? అంటే, కలిగిన వారికి కలిగింది లేనివారికి లేదు అని మాత్రమే జవాబు చెప్పవలసివుంటుంది.

స్వంత సేద్యము నకు కౌలుదార్లనుండి భూమినిపట్టేదారు(భూమిపట్టాగల భూస్వామి) వాపసు తీసుకొనవచ్చుననే అంశంలో చాలా అన్యాయం జరిగింది. ఈ వాపసు తీసుకునే భూమిపరిమితి అనేక పర్యాయాలు శాసనంలో మార్చబడినది. ఈ పరిమితి క్రమేపీ తగ్గించ బడింది. కాని ఒక పర్యాయం ఇదమిత్థం అని నిర్ణయం కానందువల్ల సాగుచేసే రైతును తొలగించే అవకాశం విస్తారంగా పట్టేదారుకు కలిగింది.

భూమి హీనులకు భూమిదొరికే అవకాశం ఈ సంస్కరణద్వారా వున్నదా అన్నది చాలక సంగతి. శాసనంద్వారా విధింపబడిన పరిమితికి అధికంగా వున్న భూమినంతా సర్కారువారు స్వాధీనంచేసుకుని, భూమిహీనులకిచ్చి, వారి వద్దనుండి మార్కెట్ ధరకు ఇంచుమించు సమానంగా పైకమిప్పించే పద్ధతి ఇక మీద అమలు జరగవలసివున్నది.

తమతమ ఆధీనంలోవున్న భూముల వివరాలను తెలియజేయవలెనని భూమిగల వారందరికీ నోటీసు లంపినది. తదనుసారంగా పత్రములు స్వీకరించబడినవి. డిప్యూటీ కలెక్టర్లు వాటిని పరిశీలిస్తున్నారు. ఎంత పరిశీలించినా, తల్లి – తండ్రి – అన్న – తమ్ముల మధ్య కేసులుగాకుండా విభాగాలను అనేకులు కోర్టుకెక్కువాలగా ఉంటున్నారు. ఈ లెక్కన ఎంతభూమి సర్కారువారికి చేతికొస్తుందో చూడవలసియున్నది (సశేషం.)

# ప్రపంచ నుడిగుండం

పరస్పరం సహాయం చేసుకోవడానికి సహకారం పెంపొందించుకోవడానికి, యుద్ధ కాలంలో 1942 లో బ్రిటనుతోను, 1944 లో ఫ్రాన్సుతోను రష్యా చేసుకొన్న ఒడంబడికలు రద్దుకు సోవియట్ రష్యా చేసిన నిర్ణయం అనుచిత చర్యయే నని చెప్పవలసివుంది. పశ్చిమజర్మనీ ఆయుధ పునర్ధారణకు అవకాశమిచ్చే పారిస్ ఒడంబడికలను ధృవపరిస్తే బ్రిటన్ ఫ్రాన్సులతో కాపు చేసికొనివున్న 20 ఏళ్ల మైత్రి ఒడంబడికలను రద్దు చేస్తామంటూ రష్యా లోగడ హెచ్చరించి వుంది కాబట్టి యీ చర్య ఎవరినీ ఆశ్చర్యచకితులను చేయలేదు. పారిస్ సంధుల్ని ధృవీకరించడం, బ్రిటన్ ఫ్రాన్సులిదివరకు సోవియట్ తో చేసుకున్న సంధుల్ని ఉల్లంఘించడమేనని సోవియట్ వాదించగా, పాశ్చాత్యరాజ్యాలు చేసిన సమర్థన ఎవరినీ సంతృప్తిపరచడంలేదు. పారిస్ ఒడంబడికలూ, బ్రిటన్ ఫ్రాన్సులతోటి సోవియట్ రష్యా చేసుకున్న సంధులకు వైరుధ్యం ఎక్కడుందో అవగాహన కావడంలేదు. రష్యా చేసిన యీ శోచనీయమైన నిర్ణయంవల్ల యూరపులో గల పీడనిమిత్తేంద్రంగా జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం ప్రత్యక్షయుద్ధంగా పరిణమించే అవకాశాలున్నాయి. ఈ విపత్కర పరిస్థితిని తొలగించుటకు అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు రాజ్యాధిపతుల సమావేశం కావడం అత్యవసరం.

◆ ◆ ◆

## ఈజిప్టు - ఇండియా సుహృద్భావం

సాంస్కృతిక వ్యాపార సంబంధాలను సుదృఢం చేసుకోడానికి ఇండియా ఈజిప్టుల మధ్య ఏప్రిల్ 6 వ తేది కైరోలో జరిగిన సంధి చరిత్రాత్మక సంఘటనయని చెప్పాల. ఇండియా ఈజిప్టుదేశాలు కొన్ని వేల సంవత్సరాలనుండీన్నీ తమ జాతీయ సమర కాలంలోను సాన్నిహిత్యాన్ని పరస్పరం పొత్తు సాన్ని పొందుతుండినవి. ఈ సంధివల్ల రెండు దేశాల మైత్రి సుదృఢమై జాతీయ అంతర్జాతీయ సమస్యలలో ఐక్యదృక్పథాన్ని కలిగివుంటకు అవకాశమేర్పడింది. ఈజిప్టు ప్రధాని కల్నల్ నాజర్ ఇండియా ఆగమన సందర్భములో యీ సంధి ప్రధానంగా రెండుదేశాల సుహృద్భావాన్ని పెంపొందించుటకు దోహదం కల్పించింది. టర్కీ - ఇరాక్ - పాకిస్థాన్ మైత్రి కూటమి రూపొందింపబడుతున్న సమయంలో మధ్య ఆసియాలో శాంతి కృషికి యీజిప్టు ఇండియా సంధి ఎంతో బలం కలిగించగలదు.

◆ ◆ ◆

## ఫార్మోజా సమస్య

దూరప్రాచ్యంలో కల్లోల వాతావరణానికి మూలమైన ఫార్మోజా సమస్య అగ్రరాజ్యాల రాజకీయ వాదంలో పాచికగా వాడడం శోచనీయం. దూరప్రాచ్యంలో కల్లోలాన్ని సమయంకంచేయుటకు ఫార్మోజాలో యుద్ధ నివారణకు ఇండియా ఎంతో కృషి సల్పుతున్నది. శాంతియుతంగానైనా ఫార్మోజా సమస్య పరిష్కారం కావడం అత్యవసరం. ఫార్మోజా విషయంలో అంతర్జాతీయ సమావేశం జరగడం సాధ్యమైన విషయంకాదు. జనరల్ చంగ్ కై షేక్ తో సమానస్థాయీమైన మాటలాడుటకు కమ్యూనిస్టు చైనా అంగీకరించనందువల్లనే ఫార్మోజా సమస్య అపరిష్కృతంగా వుండిపోతున్నది. ఈ సమస్య పరిష్కారానికి ఆసియా - ఆఫ్రికా మహాసభ ప్రతిపాదనలు రూపొందించగలదో లేదో చెప్పలేము. కాని ఫార్మోజాతో సహా దూరప్రాచ్య సమస్యలను చర్చించగలదని మాత్రం వూహించవచ్చు. ఇటు చైనా, అటు అమెరికా కేవలం ప్రతిష్టకోసం పెనుగులాడక, పట్టుదలలు సడలిస్తే ఫార్మోజా సమస్య సులభంగా పరిష్కారమౌతుంది.

---

# పల్లెలు

● కురిచేడు:- పంచాయితీవారు యీ సంవత్సరం ఎక్కువ చేసిన పన్నులకు తమ నిరసన తెలియజేయుటకు గ్రామోద్ధరణ సంఘ యాజమాన్యాన 2 వ తేది సభ జరిగింది. రావూరి గోపాలకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు. పంటలులేని కారణంగా రైతులు, ధరలు పడిపోయిన కారణంగా వర్తకులు మిరపపురుగు దెబ్బతిన్న కారణంగా మధ్యతరగతివారు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొనివున్న యీ సమయంలో, ఇండ్ల పన్నులు వగైరాలు ఒకే సారి పెట్టింపుచేయడం అన్యాయమని ఆవంచ విశ్వనాథంగారు విమర్శించారు. ఆర్. వి. యస్. సుబ్రహ్మణ్యం, యస్ వి యస్. గుప్త గారు స్థానికుల సంప్రతించకుండా లైసెన్సు పన్ను పెంచినందుకు తమ నిరసనను తెలియచేశారు. ప్రభుత్వానికి ప్రజల తరఫున ఆక్షేపణ తెల్పుటకు ఒక కమిటీ నియమించబడింది.
—పి. వి.

● ఉప్పలపాడు - గ్రామ తాలూకాలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. కమ్యూనిస్టు నాయకులు బసవారెడ్డి శంకరయ్య వగైరాలు గ్రామాలలో సభలు జరిపి, విద్వేషపూరిత ఉపన్యాసాలిస్తున్నందువల్లనే యిలాంటి సంఘటనలు తరచు జరుగుచున్నవి.

ఉప్పలపాడులో 8 తేదీ మధ్యాహ్నము, యిరుగుపొరుగు గ్రామస్థుల యిరువురు తగాదా ఆధారం చేసుకొని, ఆ తగాదా తీర్చపోయిన కమతం వెంకయ్య, పెండ్లికొండయ్య యిండ్లపై స్థానిక కమ్యూనిస్టులు - స్త్రీలు, పురుషులు కూడా - కర్రలు బరిసెలు మిరపపొడితో తెలంగాణపద్ధతిలో దాడిచేసి, వారిపై దౌర్జన్యం జరిపారు. ఇంతలో రైతులు పెద్దలు వచ్చి సర్దుబాటుచేయుడం జరిగింది. లేకుంటే యీ రైటింగు తీవ్రరూపం ధరించివుండేది.

ఈ సంఘటనకు, నాలుగైదు రోజులముందు బసవారెడ్డి శంకరయ్య పెదపూతేడు బహిరంగ సభలో రైతులపై రాళ్లను రువ్వగొట్టి ప్రతీకారం చేయాలని, ఉప్పలపాడు సంఘటనకు ఆ ఉపన్యాసపూరిత విద్వేషమే కారణమని అంటున్నారు.
—పి. వి.

● బిట్రగుంట సెటిల్మెంటు:- 10 తేది శ్రీ రామలింగస్వామి అధ్యక్షతన సభ జరిగింది. అధ్యక్షులు పంచవర్ష ప్రణాళికను గూర్చి వివరించిరి. శ్రీ కె. రామస్వామి గారు సెటిల్మెంటులను ప్రభుత్వం పోషించవలసిన సహాయమునకు కృతజ్ఞత తెల్పిరి. కార్మికులు, జాలరులు, కాంగ్రెసు తనయు మాన్యగు పెద్ద పత్రిక ర్తవలె పరిలి, ప్రభుత్వ ఆశయాన్ని సఫలీకృతంచేయాలని అధ్యక్షులు వివరంగ విజ్ఞప్తిచేసిరి. చేరిరాజమ్మ గారి వినోదనృత్య ప్రదర్శనలు; పురుషోత్తం పార్టీచే చెప్పబడిన విద్యావిధానం బుర్రకథ శ్రోతలను ఆనందపరచినవి.
— ఓ. వి.

● కందుకూరు:- హైస్కూలు వార్షికోత్సవం, 8 తేదీ, శ్రీ కె. రఘునాథరావు గారి అధ్యక్షతన, సుందరంగా అలంకరించబడ్డ స్కూలుభవనంలో జయప్రదంగా జరిగింది. హెడ్మాస్టరు శ్రీ కె. వరదరాజులుగారు నివేదిక చదివారు. శ్రీ వై. సుందరరావుగారు 'ఉపాధ్యాయుడు - విద్యార్థిని విషయమై ఉపన్యసిస్తూ చక్కగ హితబోధ గావించారు. వినోద ప్రదర్శనాలు, బొబ్బిలి నాటక ప్రదర్శనం నాటి వుత్సవ విజయానికి దోహదమిచ్చినవి. ఆటలు, వైజ్ఞానిక పోటీలలో గెలుపొందినవారికి హాస్టరు శ్రీమతి పరమానందమ్మ గారు బహుమతులు పంచిపెట్టిరి. ఈ కార్యక్రమంలో తోడ్పడ్డ హెడ్మాస్టరు, ఉపాధ్యాయబృందానికి మా ధన్యవాదములు.
—కె. సీతారామయ్య

---

## ఒకే కాన్పుకు ముగ్గురు బిడ్డలు

నెల్లూరుతాలూకా దేవరపాళెంలో, 8 తేది, కుర్ర రమణమ్మ అనేఆమె ఒకే కాన్పుకు ముగ్గురు ఆడశిశువులను ప్రసవించింది. బిడ్డలు రెండు గంటలసేపు మాత్రం బ్రతికి వుండినారు. తల్లిబాగున్నది.
— మాదవగిరి హనుమాచార్యులు

---

## గోపాలరెడ్డిగారు

చదువుకున్నవాడు, సాదుస్వభావుండు
రాజకీయవేత్త, రసికమూర్తి
మనస్ఫూర్తియున్న; మాదేంది, కామ్రేల్లె
ఒప్పుకొనిరటన్న మెప్పె చాలు.
—శివారెడ్డి.

---

## జనవాణి
(4-వ పేజీకొనవ)

ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

నెల్లూరు — జి. సి. కొండయ్య

★

## నెల్లూరులో బండ్లపన్ను

నెల్లూరు మునిసిపల్ బండ్లకొట్లకంట్రాక్టర్లు, బండ్లకొట్టిలో నిలబడక పోయినప్పటికీ దారిన పోవు బండ్లను అడ్డగించి, పన్ను కట్టమని బలవంతముచేసి, నానాబాధలు పెట్టుచున్నారు. బండ్లను విప్పివేసి, కాడి పాలుపులు విప్పుకొని, ఎద్దులను బండ్లను ఎర్రటి ఎండలో నిలిపివేసి, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోండి అని దౌర్జన్యంచేస్తున్నారు. ఈ అన్యాయాన్ని గూర్చి పోలీసులకు చెప్పుకున్నా వినిపించే దిక్కులేదు. మునిసిపల్ ఛైర్మన్ గారైనా యీ విషయంలో యీ కంట్రాక్టర్ల నిర్బంధాల నరికట్టి బండ్లు తోలుకొని జీవించే మాకు సహాయపడ ప్రార్థన.

—ములుమూడి చినసుబ్బయ్య
సౌతుమోపూరు.

---


## పట్నం మీరాస్వామి & బ్రదర్సు & సన్సువారికి రావలసిన బాకీ యేలం ప్రకటన

పట్నం మీరాస్వామిసేరటికి కూడూరుతాలూకా పుట్టావారిపాలెం గ్రామకాపు రస్తులు పిట్టి దొరరాజునారాయుడు వగైరాలు 12-5-1953 తేదిన రూ. 1796-0-2 లకు వ్రాయించియిచ్చియుండు ప్రోనోటు అసలుఫాయిదాలు మొత్తం బాకీ 25-4-1955 తేది సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నెల్లూరు నారాయణరావు పేటలో పట్నం మీరాస్వామిగారి యింటివద్ద పట్నం మీరాస్వామి అండ్ బ్రదర్సు అండ్ సన్సు కుటుంబ ఋణ పరిష్కార పంచాయతీ కమిటీవారివల్ల బహిరంగయేలము వేయబడును.

పాట పాడువారు రూ. 100/- లు డిపాజిటు కట్టవలెను. పాట తీర్మానము కాగానే పాట మొత్తములో రూ. 100/- లకు రూ. 25/- లు లెక్కను మొత్తమును అడ్వాన్సుగా చెల్లించవలయును. కొరవ మొత్తమును వారంరోజులలో చెల్లించి ప్రోనోటు ట్రాన్సుఫరు పొందవలెను. వివరములు పాటసమయంలో తెలుసుకొనవలెను.

## స్థిరాస్థి యేలం ప్రకటన

పట్నం మీరాస్వామి అండ్ బ్రదర్సు అండ్ సన్సు కుటుంబ ఋణ పరిష్కార పంచాయతీ కమిటీవారి స్వాధీనములోనుండు కూడూరు తాలూకా పుట్టావారిపాలెం గ్రామములో వుండు క్రింది షెడ్యూలు దాఖలా మాగాణిభూమిని 25-4-1955 తేది సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నెల్లూరు నారాయణరావుపేటలో పట్నం మీరాస్వామిగారి యింటివద్ద సదరు కమిటీవారిచే బహిరంగ యేలం వేయబడును.

పాట పాడువారు రూ. 100/- లు డిపాజిటు కట్టవలెను పాట తీర్మానము కాగానే పాటమొత్తములో రూ. 100/- లకు రూ. 25/- లు వంతున చెల్లించి కొరవ మొత్తమును వారంరోజులలో చెల్లించి వారి ఖర్చులతో విక్రయం రిజిస్టరు పొందవలెను. తదితర వివరములు యేలం సమయంలో తెలుసుకొనవలెను.

—: షెడ్యూలు :—

కూడూరు తాలూకా పుట్టావారిపాలెం గ్రామములో:-

| | | | |
|---|---|---|---|
| సర్వే నెం. 252 రు లక్ష్మీనారాయణప్ప చేను | | | యక 2—2 సెం. |
| సర్వే నెం. 251 రు | ... | ... | యక 2—67 సెం. |
| పాపారెడ్డిచేను | ... | ... | యక 2—00 సెం. |
| చెల్లంకొండవాడి చేను | ... | ... | యక 1—00 సెం. |
| | | —కల్లు:- | యక 7—69 సెం. |

—దొడ్ల లక్ష్మీనర్సారెడ్డి,
కమిటీ ప్రెసిడెంటు.

## టెండరు నోటీసు

కావలి పంచాయితీ ఆవరణమునందు జరుగ వలసిన ఈ క్రింది పనులకు వివరింపబడిన కాంట్రాక్టర్లు తేదీ 18-4-55 సాయంత్రం 5 గంటలలోగా కావలి పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి పంపుకొనవలెనని తెలుపడ మయినది.

| పనుల వివరములు: | ఎస్టిమేటు మొత్తం. |
|---|---|
| (1) 1-5-55 తేదీనుండి 8-5-55 తేదీ వరకు అనగా 8 దినములకు 50 స్వీపర్లను సప్లయి చేయుట దినము 1-కి స్వీపరు 1-కి రేటు. | రు. 1-8-0. |
| (2) 1-5-55 తేదీనుండి 8-5-55 తేదీ వరకు అనగా 8 దినములకు 60 స్కావెంజర్లను సప్లయి చేయుట. దినము 1-కి స్కావెంజరు 1-కి రేటు. | రు. 1-12-0. |
| (3) 12' × 10' × 6' అడుగుల కొలతలు కలిగి, 8 అడుగులకు 1-టి చొప్పున అరలుగా నిర్మింపబడిన, కొయ్యకడీలు కల తడికెలతో 20 సెంబర్లను నిర్మించి, సదరు తడికెల కొలత 1 అడుగు యెత్తు యుండునట్లు చేయుట | రు. 1500/- |
| (4) 500 గ్యాలన్లు పరిమాణము కలిగి, సిమెంటు, కాంక్రీటులతో తయారుచేయబడి పై భాగమునకు మూతలు కలిగిన మూతలతో సహా 6 తొట్లను సప్లయి చేయుట | రు. 400/- |
| (5) 4' × 4' × 6' కొలతలు కలిగి, లీచింగు పిట్‌ఫూల్ రైఫు ఉచ్చదొడ్లు 20 నెంబర్లు తడికెలతో నిర్మించుట. | రు. 300/- |

పై వివరింపబడిన పనులకు 100-కి రు. 5/- లు ధరావతు చెల్లించి టెండర్లు పంపుకొనవలెను. యితర అన్ని వివరములను కావలి పంచాయితీ ఆఫీసు పనిదినముల కాలమునందు తెలుసుకొనవచ్చును.

—మహమ్మద్ గౌస్‌మొహిదీన్,
యగ్జిక్యూటివ్ ఆఫీసరు.
కావలిపంచాయితీ, నెల్లూరుజిల్లా.

## వేలము ప్రకటన

కావలి పంచాయితీకి చెందిన పెట్రోమాక్సు లైట్లున్ను, ఆయిల్ దీపములున్ను, ఫ్రేములు, బర్నర్లు, గ్యాసు, దీపపు స్తంభములున్ను, పెట్రోమాక్సు స్తంభములు, పెట్రోమాక్సు లైట్లకు సంబంధించిన విడిసామానులున్ను 20-4-1955 తేదిన సాయంత్రం 5 గంటలకు కావలి పంచాయితీ ఆఫీసుఆవరణమునందు వేలం వేయబడును. వేలములో పాట పాడదలచుకొనినవారు రు. 25/- లు డిపాజిటు చెల్లించి వేలమునందు పాల్గొనవచ్చునని యిందుమూలముగా తెలుపడమైనది. ఇతర వివరములు ఆఫీసు పనిదినముల కాలములో తెలుసుకొనవచ్చును.

—మహమ్మద్ గౌస్‌మొహిదీన్,
యగ్జిక్యూటివ్ ఆఫీసరు.

## వేలము ప్రకటన

20-4-55 తేది సాయంత్రం 4 గంటలకు నెల్లూరుజిల్లా కావలి పంచాయితీఆఫీసు ఆవరణ మునందు శ్రీ చిల్లకూరు వెంకటసుబ్బయ్యగారను వారు తన బండి తోలుటకు లైసెన్సు ఫీజు కట్టనందున జప్తుచేసిన బండిని బహిరంగముగా వేలము వేయబడును. రూ. 5/- లు ధరావత్తు చెల్లించి వేలములో పాట పాడవచ్చును.

—మహమ్మద్ గౌస్‌మొహిదీన్,
యగ్జిక్యూటివ్ ఆఫీసరు.

## ప్రేక్షకుల అభిప్రాయాలు

(3 వ పేజీ తరువాయి)

పెండలముంటే గాని, ఆ చిత్రం చివరివరకూ అర్థంకావటంలేదు. టెక్నికలుగా గూడా ఇన్ని లోపాలు మార్చుకొనదగిన అవసరం లేదు.

ముత్తుకూరు-పణతుల రామచంద్రయ్య

### 3

'మల్లీశ్వరి' చారిత్రాత్మక చిత్రం దాన్ని నిర్మించడానికి రెండు సంవత్సరాల కాలం పట్టింది. అమూల రూపాయలు ఖర్చయ్యాయి ... దాని ప్రాశస్త్యం చిత్రంతో పోల్చి ఈ చిత్రాన్ని పోల్చడం బాగలేదు"—అన్నారు చిరంజీవిగారు. ఎక్కువ కాలము, ఎక్కువ వ్యయంతో తయారయిన చిత్రం బాగుంటుందనే అభిప్రాయం అసమంజసంగా వుంటుంది. ఈ అభిప్రాయం సరియైనదైతే మూడు సంవత్సరాల కాలము, కోటి రూపాయలు వ్యయము అయిన మూగాన్ 'చక్రవర్తి' చిత్రం ప్రపంచంలోనే అద్భుతంగా వుండాలి కదా!

'గోపయ్య పెంపుడుకొడుకుగారాన్ని చూపించడానికి బి. యన్. చాల పాదసేవ సెల్యూలాయిడ్ ఖర్చుచేశాడనిపిస్తుంది' అన్నారు మల్లార్. ఈ అభిప్రాయంతో నేనేకీభవించలేకపోతున్నాను. పెంపుడు మమకారాన్ని చూపించి ప్రేక్షకుల హృదయాలను ప్రేమతో తొలిచివేయడానికి యీపాటి సెల్యూలాయిడ్ గాదు, యింకెంత వుపయోగించినా నష్టంలేదు.

ఏ టెక్నిక్స్ చిత్రాలలో ఒకే విధంగా, ఒక రచయితలో ఒక విధంగా వుంటుంటాయి. చిరంజీవి విమర్శలోని శ్రీ పురుష పక్షపాతం అనవసరం.

మనోహర్ పాత్రకు వ్యాఖ్యానం అక్కరలేదు.

వాసిలి —మిత్రశ్రీ

### 4

బి. యన్. రెడ్డిగారు ఎవ్వరూ యాక్టర్ల కొరకు పాత్రలను సృష్టించరు. ఎందరో యాక్టర్లు ఆయన సృష్టించిన పాత్రలద్వారా వెలుగులోకివచ్చారు. ఇది జగద్విదితం. చరిత్ర

## కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. 78 of 38. I. A. 1380 of 54.

యీగా పెండుకున్న పైనలు తీర్పు రద్దుపరచమని I. A. No. 1379 of 54 ను పిటీషను పిటీషన్ దాఖలు చేసి సదరు పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యమును మన్నించమని I. A. No. 1380 of 54 ను యీగా పిటీషన్ దాఖలుచేసుకొన్నందుకు 4, 7, 9, 10, 12, 13 రెస్పాండెంట్ల ఆక్షేపణనిమిత్తం 18-4-1955 తేదీకి పై కోర్టువారు వాయిదా నిర్ణయించియున్నారు. కాబట్టి ఆరోజు పగలు 10 గంటలకు సదరు రెస్పాండెంట్లు పై కోర్టుకు హాజరై వారివారిగల ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమందు సదరు పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయడమైనది.

—శేవూరు వెంకటసుబ్బయ్య,
పిటీషను ప్లీడరు.


కుష్టు * బొల్లి

సగైరా నక్ష్య మేహ మచ్చలకు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటిచికిత్స!
ప్రతి సంగీరం వేలాది ప్రజలకు పూర్ణారోగ్యము చేకూర్చుచున్నవి: మా ఔషధరాజములే!
సలహా - క్యాటలాగు ఉచితం
జి. ఏ. రెడ్డి & కో., (రిజిష్టర్డు)
భాస్కరాశ్రమము
గోపాలపురం - తూర్పు గోదావరిజిల్లా


మంతా, హృదయాన్ని కరిగించే సన్నివేశాలతో నిండివుండగా ఏవో కొన్ని కొన్ని సన్నివేశాలు ఆలా కాకుండా యిలావుంటే బాగుండేదని మల్లార్ సూచించడం వింతగావుంది. శరీర సమస్యానికి, ప్రేమకు ఎలాంటి సంబంధము లేదనే చిన్న విషయంకూడా మల్లార్‌కు తెలియకపోవడం శోచనీయం. హరికథలు, భజనలు అవసరమైనదానికంటే పెట్టి విసిగించింది మాత్రం వాస్తవం. రామశర్మ విషయంలో పూర్తిగా, కృష్ణకుమారి విషయంలో కొంతవరకు కూడ్ డెల్యూ అన్నది కాని ఇలాంటి సెంటిమెంట్సుతో నిండిన ఒక సాంఘిక చిత్రం విజయవంతంగా తయారుచేసి, మానవత్వంలో దాగివుండే మమకారం ఏనాటికైనా విజృంభించకపోదు అనే సత్యాన్ని నిరూపించాడు శ్రీ బి. యన్. నిజం చెప్పాలంటే తెలుగులో యిలాంటి చిత్రాన్ని చూడడం యిదే ప్రథమం.

ఊటుకూరు —డి. రామచంద్రారెడ్డి

### 5

...శ్వేతం ప్రేరణగా మారడానికి సన్నివేశాలబలం చాలలేదు. తనను లాలించి, పోషించిన శ్రీమాలక్ష్మికోసం గోపయ్య అభిమానం చూపించాడంటే దానికెంతో బలమైన కారణముండాలి. చక్రికారు పాత్ర ద్వారా కర్తవ్యంగా పెట్టుకున్న మానవహృదయం కరుణామయం కావాలంటే వాళ్ళకాలము కరిగించి హృదయాన్ని పూరించేటట్లుగా సన్నివేశం కావాలి. అంగారపాపలో అతనిలో పెంచడం పేలవంగా తయారయింది.

గోపయ్యను ప్రేమించినట్లు నటించి పెళ్ళికి సిద్ధమై గోపాలస్వామితో లేచిపోయిందిరాము. శ్రీమతి ఆందం, చందం, మనస్సు అన్నీ గోపాలస్వామికి అర్పణం. తిరిగి చిరంజీవి కోమిటీ జాలిపడట్, లైలా లైన్ లతో పోల్చడంపూర్వం. రాము taste నేను మెచ్చుకుంది. ఆమె చక్కనమూర్తిగాదు, సైతాను ప్రత్యక్షత. రాధాకృష్ణుల మధురభావనలతో పోల్చి తనగారాన్ని మేల్పిందలేదు చిరంజీవి - అంతవరకు సంతోషించవలసిందే!

కథకు ప్రాణప్రదమైన మనోహర్‌ ప్రాతను సరిగా రూపుదిద్దలేదు.

కెమెరా: కొండారెడ్డిగారు పెద్దమనుష్యుల్లో చూపించిన స్థాయికి తగ్గింది.

సంగీతం: హృదయంగమంగా వుంది.

పాటలు: సదాశివమనగారడీలు, భావవ్యక్తీకరణకే యెక్కువ ప్రాధాన్యమిచ్చారు. ఈ విషయంలో మల్లార్ అభిప్రాయాలతో ఏకీభవించలేము. కేవలం భావాలు, మానవహృదయాలను కదపాటించేలా పెంపొందించగలిగిన వాడు పదాల యిండ్రజాలం తేనే అని కాదు కదా?

మద్రాసు 18. —నిషాత్

### 6

గోపయ్య పాత్ర ప్రధానమైనదనటంలో సందేహంలేదు. తన జమీందారీ హోదాకు భంగంవస్తుందని, తన స్వంత బిడ్డ కూతురు పోవడంలో వున్న పరిస్థితి పూరకంకు తన మనోహర్ వివాహంపట్ల గౌ మరతాభావంనే ఇతనిలో పెంచి పోషించిన అభ్యుదయవాది. ప్రతిఫలం ఆశించని దానితో ఆత్మ పరిత్యాగంనే వ్యక్తి వైశిష్ట్యంలో బతుకుతున్న నాగరకుని జంతువులు వ్యత్యాసం అది అవలంబించే అభ్యుదయ భావాల్ని ఆధారంగా నాటకం. ఈ లోకం మనిషి 'బంగారుపాప' బి. యన్. రెడ్డిగారి ప్రతిభకు మరో మచ్చుతునక అని చెప్పవచ్చు.

కోవూరు —నన్నపరెడ్డి వెంకురెడ్డి

## చిరంజీవి జవాబు

( 3 వపేజీతరువాయి)

బి. యన్. హరికథను చిత్రానికి ఆకర్షణ ఏర్పడి పెట్టారని వ్యాపారదృష్టితో పెట్టారనే అన్నప్పటికీ, మల్లీశ్వరి మనస్తత్వం తెలియని నగరవాసులకంటే, మల్లీశ్వరి లో ఆ సంగతి చదివితే యిదేం ముఖ్యం. సినిమాకథకు కావాలి అంతరంగం మాటల కథ హరికథను ఏర్పాటు చేయడంలో, తను ప్రేమించిన రాముని పోగొట్టుకొన్న గోపయ్యను అక్కడ ప్రవేశపెట్టడంలో ఔచిత్యం పాఠకుల అందర్ అర్థం చేయగలిగింది. అది పల్లెటూరువాని, నగరవాసిని. అందుకల్లనే వాటిని రో; మూగవాటినో; గేయాలలో ప్రవేశపెట్టకుండ హరికథ ప్రవేశపెట్టడం జరిగింది. ఇక వ్యాపారదృష్టితో కళాదృష్టితో అన్నది మల్లీశ్వరి కళాస్థాయి అని వాగుతున్న విమర్శకులకు అర్థం కావాలి.

ఇక రాము గోపాలస్వాముల సంగతి అల్పజాతి మనస్తత్వంగల రాము సుఖజీవితం గడపడానికి పైని గోపాలస్వామి కులంకాని, కొన్ని లాలనలకు లోనై, ఆ ఆటపాట్లకు లోనయి, గోపయ్యనుకూడ త్యజించి గోపాలస్వామితో లేచిపోవడం జరిగింది. సినిమాటిక్ కాలేదు అలవాటుపడ్డ వారిలో పెరిగే నాగరకతసంగతి అర్థం చేసుకోలేనివారు ఆలోచించితే అర్థమౌతుంది. నేను అర్థంచేసుకున్నానని మల్లార్ గారు అన్నారు. అర్థంచేసుకోవలసిన అవసరం వారికేమీ లేదు. అర్థంచేసుకోనట్లు వుంటే, యిక వారికేమీ చెప్పేదేమీ లేదు. అర్థంకావలసిన వారికి తెలుసు.

"చిన్నప్పటి మమకారం—గాఢం—జీవితంలోనే స్థిరపడ్డ అనుభవం" పాత్రలో సైనికుని ప్రేమ హృదయాలు పోగొట్టుకొని మల్లార్ గారు యిచ్చినదానికి నేను చెప్పినట్లుగా తయారౌతుందన్న జవాబు ప్రస్తావించి మల్లార్ గారు "... చిరంజీవి నాయకుడు మోహానికి ఏమిటని అర్థం చేసుకోలేదు" అని అనుకోవడంలో తప్పేమి. పెరుగుతున్న కాలం ఆలోచించినట్లు, ఒక శక్తిలా తనలో ఆ గాఢపుతుంది ఈ భార్యత్వంలోని వ్యాధి ప్రమాణం, యిన్ని వుంటే గోపయ్యలాంటివాడు పొందిన పిచ్చి; దేవత్వంగా భావించి కీర్తించి పూజించుట యిది పదార్థానికి అవసరం; మనోహర్‌లాని విగ్రహపూజను, అన్నార్త గోపాలనే అన్నీ కలవెలుగు రహస్యాన్ని తెలిపి మైపూరేయడం, తక్కువ మనుషుల లక్షణాలు, మానవ మనస్తత్వ పరిణామాలను అర్థంచేసుకోలేనివారు, తీర్చుకోగలిగినవాని కష్టం. ఇటువంటి రహస్యాన్ని బి. యన్. కంటే దర్శకుడు ఎవ్వరూ చేయలేరు.

ప్రతిపాత్రను విశ్లేషించి, వాటి మనస్తత్వ పరిణామాలను అనుసరించిన తర్వాత పాత్రల ప్రవేశపెట్టబడ్డాయి. దీన్ని అర్థంచేసుకుంటే పాత్రల మనస్తత్వాలు వాటి సహజతలు బాగా అర్థమవుతాయి.

"ఊర్వశి" చిరంజీవి గారు వ్రాసిన విమర్శలో "నేనూ విశ్లేషించలేక పోతున్నాను" బి. యన్. నిజమైన గౌరవంతో మారే వారందరికీ నేను 'బంగారుపాప, మాద బాలతో అనుభవించి తోచినట్లేవ్రాశాను. అర్థం దన చేసుకోలేకపోయాను అంటేనని మల్లార్ గారు అన్నారు. కేవలం వ్యాఖ్యతో ఒప్పక విరహిపోను, బి. యన్. రెడ్డిగారిమీదకంటే వారి తీరా పైపులమీద వున్న గౌరవంతోనే, అర్థం కావడం లేదని మల్లార్ గారితో పోల్చడం మనమంటే, సామర్థ్యం తెలుసుకుంటాను.

# రోలుపగిలినా లద్దై బిగిసింది!

( 5 పేజీ తరువాత )

తమ కార్యక్రమను నిర్వహించారని చెప్పటమే ఒక్క విషయమైనా మచ్చుకు దొరకదు. ఆంధ్ర ఎన్నికలలో పొందిన పరాభవం వారి రాజకీయజ్ఞతలో అంతియ అధ్వాన్నంగా ఉండదా తిరిగా పార్టీ సభ్యుల విశ్వాసమును పొంది ప్రజలలో ప్రచారపోరాటానికి సాతుల పెడుతూ తాపత్రయపడుతున్నారు.

## ఎన్నికల ఓటమికి కమ్యూనిస్టుల సాకులు

మార్చి రెండవవారంలో జరిగిన ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ, సుదీర్ఘమైన ఎన్నికల సమీక్ష ప్రకటించింది. అభివృద్ధి నిరోధకులైన భూస్వామ్య ప్రతినిధులైన లోక్, ప్రజాపార్టీల చేర్చి కాంగ్రెసు ఐక్యకూటమిని నిర్మించినందువల్ల, రష్యా చైనాల సంఘటనల ఆధారం చేసుకొని కమ్యూనిజం అంటే భయంకరంగా చిత్రించి దుష్ప్రచారం చేయడంవల్ల, ఓటర్లను బెదిరించి పోలింగు కానీయకుండా చేయడంవల్ల తమకు ఓటమి సంభవించిందని ప్రకటించుకున్నారు. కృషికార్ లోక్ పార్టీ, ప్రజాపార్టీలతో కాంగ్రెసు ఐక్యసంఘటన నిర్మించినప్పుడు కమ్యూనిస్టులకు అంటగట్టిందని అందరూ భావించారు. ఎన్నికల ప్రచారసమయంలో, మూడు పార్టీల ఐక్యసంఘటన నిర్మాణంవల్ల తమ పార్టీ పరిస్థితి బలపడిందని, ఈ ఐక్యకూటమిని చిత్తుగా ఓడించివేస్తామని బహిరంగంగా చాటిన యీ విప్లవకారులు, మూడు పార్టీల ఐక్యసంఘటన తమ ఓటమికి దారితీస్తుందని మార్చి 10 తేదీ వరకు గ్రహించని జ్ఞానహీనులా? యీనాడు లోక్, ప్రజాపార్టీలను కరుడుగట్టిన భూస్వామ్య ప్రతినిధులుగా చిత్రిస్తున్నారే, 1952 లో మద్రాసు అసెంబ్లీలో ప్రకాశం నిర్వాకత్వం గార్ల ప్రజాపార్టీతో కలిసి యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంటు ఏర్పరచి, కలిసి పని చేసినప్పుడూ; 1954 నవంబరులో కర్నూలులో లచ్చన్న ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానాన్ని బలపరచి ప్రకాశం ప్రభుత్వాన్ని కూలదోసి, పిమ్మట అదే లోక్ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పరచుకుంటమని కంటాలు కనిన ప్పుడూ, లోక్ ప్రజాపార్టీలు అభ్యుదయ నిరోధకులుగా కనిపించలేదేమిటి? అభ్యుదయకాముకులు, అభివృద్ధినిరోధకులు అయ్యేందుకు గీటురాయి. తమతో కలవడం, కలవకపోవడమేనా? ఇదంతా "అంటితే బట్టా, అంటకపోతే గొట్టం" అన్నట్లుగావుంది. ప్రజల జ్ఞాపకశక్తి తక్కువని కమ్యూనిస్టులు యీనాడు నిర్ధారణ చేసినట్లుంది.

అంతరష్యా - చైనా - కమ్యూనిజం - గురించి దుష్ప్రచారం చేశారని ఆరోపణ. ఎన్నికలేమీ ధర్మయుద్ధం కాదు. రెండవ పక్షంలోని తప్పుడు పోకడలను బలహీనతలను, పోటీచేసేవారు తప్పక ప్రచారసాధనాలుగా ఉపయోగించుకోవడం ఎన్నికల సాంప్రదాయం. కమ్యూనిస్టులు మంచివారు, కాని వారికి వోటువుయ్యకండి అని ప్రత్యర్థులు చెప్తారని భావించే కమ్యూనిస్టుల అజ్ఞానానికి జాలిపడుతున్నాము. 1955-లో కమ్యూనిస్టులను గురించి సాగినప్రచారం 1946-లోను, 1952-లోను కూడా సాగింది.

ఓటర్లను బెదిరించి సక్రమంగా ఓట్లను పోలు కానీయకుండా చేశారనేది మరొకసాకు. ఓటర్లను ఒత్తిడిచేస్తారని తెలియని అమాయకులు కారు కమ్యూనిస్టు నాయకులు. పోలింగు పూర్తి అయిన తర్వాత 1-3-1955 తేది "విశాలాంధ్ర"లో "విజయమందువులు" అన్న సంపాదకీయం వ్రాసి, ఓటింగుస్వేచ్ఛను కాపాడుకొన్నందుకు, ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి సహకరించిన ప్రభుత్వాధికారులను, ఓటర్లను అభినందించిన కమ్యూనిస్టు నాయకులు, ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత

భూస్వాముల బెదిరింపులను అడ్డంకులను లెక్కచేయక కమ్యూనిస్టు అభ్యర్థులకు గెలిపించడంలో ధైర్యసాహసాలను ప్రదర్శించినందుకు ఓటర్లకు ధన్యవాదాలర్పించిన కమ్యూనిస్టు నాయకులు, ఎన్నికలు స్వేచ్ఛగా జరిగాయని అంగీకరించిన వారు, ఓటర్లను బెదిరించినారనే సాకుచూపడంలో తమ నీచబుద్ధినే ప్రదర్శించారని చెప్పకతప్పదు. ఈ సందర్భంలో వోట్లు సంపాదించడంలో కమ్యూనిస్టు నాయకులవలంభించిన నీచమైన యుక్తులను బహిర్గతం చేయవలసి వుంది. పోలింగ్ ధోరణి పరిశీలించుదాం. ఆంధ్రలోని మొత్తం 1 కోటి 15 లక్షలచిల్లర ఓట్లలో 86 లక్షలకుపైగా—అంటే సాల్గింట మూడు వంతులు—వోట్లు పోలయ్యాయి. ఇంత ఎక్కువ రామాసాలో ఇంతకుముందెన్నడూ ఆంధ్రలో గాని, దేశంలో మరెక్కడా వోట్లు పోలు కాలేదు. ఈ వోట్ల పోలింగ్ ధోరణి ఆంధ్రప్రజల రాజకీయ విజ్ఞానానికి, చైతన్యానికి చక్కని నిదర్శనం. వాదంకోసం రాష్ట్రంలో మొత్తం మీద పోలు కాకుండా నిలిచిపోయిన వోట్లు ఓక లక్ష వుంటాయనుకుందాం. కాని కమ్యూనిస్టులకు వచ్చిన 26 లక్షల ఓట్లలో "అధికారం హస్తగతం చేసుకోబోతున్నాం" అనే స్టంటుతో కనీసం ఆరులక్షలవోట్లయినా అదనంగా వచ్చి వుంటాయి. ఈ విజ్ఞాపనలేకుంటే కమ్యూనిస్టులకు అన్ని ఓట్లు వచ్చివుండేవి కావేమో!

ఈ సాకులు కమ్యూనిస్టుల రాజకీయ బలహీనతను బహిర్గతం చేస్తున్నాయే కాని వేరేమీ కాదు.

## ఓట్ల గారడీ

కాని పై వాదనలు తమ సన్నిహితులను సంతృప్తి పరచలేకపోతున్నారేమో! "సీట్లు పోయినా, ఓట్లువచ్చాయి చూడండి" అనే వోట్ల గారడీ చూపి గోసాయి చిట్కా కని పెట్టారు. ఇది చాల హాస్యాస్పదంగా వుంది. గతంలో యిటువంటి వాదనలను పలికి అవహేళనచేసారు. 1952 జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు తర్వాత సోషలిస్టులు దేశం మొత్తం మీద రెండవపక్షంగా వోట్లు సంపాదించారు. కాని వారికి సీట్లుమాత్రం తగ్గాయి. అప్పుడు కాంగ్రెసు తర్వాత తమదే రెండవ పెద్ద పార్టీ అన్నందుకు సోషలిస్టులను వెక్కిరించిన యీ కమ్యూనిస్టు గారడీమంత్రగాండ్రే కదా!

గత జనరల్ ఎన్నికలలో కమ్యూనిస్టుల కన్నా ఒకటిన్నరరెట్లు అధికంగా—అంటే 21 లక్షల వోట్లు—వచ్చిన కాంగ్రెసు 40 సీట్లు పొందితే, 14 లక్షల వోట్లు వచ్చిన కమ్యూనిస్టులు 42 సీట్లు గెలుచుకున్నారు. పోయినసారి 64 స్థానాలకు పోటీచేస్తే యీసారి 167 స్థానాలకు కమ్యూనిస్టులు పోటీచేసారు. పోయినసారి 14 లక్షల వోట్లు వస్తే యీసారి 26 లక్షలు వచ్చాయి. గత ఎన్నికల దామాషా పోలింగ్ యీసారి కూడా జరిగివుంటే ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీకి 40 లక్షల ఓట్లు వచ్చివుండవలసింది. గత వర్యాయం సగటున కమ్యూనిస్టు అభ్యర్థికి 22 వేల ఓట్లువస్తే, యీసారి 16 వేల సగటు వోట్లుమాత్రమే వచ్చాయి. అంతే కాదు. కాంగ్రెసు ఐక్యకూటమికి వచ్చిన 42 లక్షలు, సోషలిస్టులు - స్వతంత్రులకు కూడ వచ్చిన 16 లక్షలతో కలిపి (యువన్నీ కమ్యూనిస్టులతో పోటీచేసి వారికి వ్యతిరేకంగా వచ్చిన వోట్లుగా) లెక్కిస్తే 58 లక్షల ఓట్లు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా వచ్చాయని తేలుతూ వుంది. అంటే మూడింట ఒకవంతు వోట్లు కమ్యూనిస్టులకు లభించింది. కమ్యూనిస్టులకన్నా కాంగ్రెసుకు 18 లక్షల ఓట్లు అధికంగా వచ్చాయి. ఇంకా ఓటర్లు ఒక్క పూర్ణధృతి యుంటే ఆ 15 సీట్లుకూడా వచ్చియుండేవి కావు.

## కమ్యూనిస్టు లెప్పుడూ మైనారిటీ పక్షమే

ఈ లెక్కలన్నీ ఎవరు పరిశీలిస్తారులేలని ఏదో మూల ధృతి వాదంతో ఊరకంపుడు ప్రచారం చేస్తున్నారు కమ్యూనిస్టులు. లేక పోతే "రోలు పగిలినా లద్దె బిగిసింది" అనే వాదం చేయరు. ఒకవేళ సామెతప్రకారం పట్టుగా, ఏక సభ్య నియోజకవర్గాల బ్రిటిష్ విధానంబట్టి గాకుండా, ఫ్రాన్సు యిటలీలలో వలె దామాషా ప్రాతినిధ్యం (ప్రొపోర్షనల్ రిప్రెజెంటేషన్) బట్టి అయినా కమ్యూనిస్టులకు 58 స్థానాలకంటె మించివుండవు. కాంగ్రెసుకే అధిక సంఖ్యాక స్థానాలు దక్కుతాయి. ఈ వాదం ప్రకారం గత జనరల్ ఎన్నికలలో ఆంధ్రలో కమ్యూనిస్టులకు 25 సీట్లు వచ్చి వుండాలి. ఇదంతా ఆంధ్రప్రజలు అర్థంచేసు కోలేరేమోనని కాబోలు, కమ్యూనిస్టు నాయకులు ఓట్ల గారడీమంత్రం పఠిస్తున్నారు!

ఏ దృక్పథంతో చూచినా ఇండియాలో కమ్యూనిస్టుపార్టీ మైనారిటీపక్షమే. అది పాలక పక్షం కావడం అంత సులభమైన విషయం కాదు. ఇండియాలోని 22 రాష్ట్రాలలోని 3278 అసెంబ్లీ స్థానాలలో 2248 స్థానాలూ, పార్లమెంటు 489 స్థానాలలో 363 స్థానాలూ కాంగ్రెసు చేతుల్లో వున్నాయి. ఆంధ్ర, మలబార్, తిరువాన్కూర్ కొచ్చిన్, బెంగాలులో కొన్నిచోట్ల కాస్త బలమైన (ప్రచారంలో పైకి కనుపించే విధంగా) రాజకీయ పక్షంగా కమ్యూనిజముండినా, 36 కోట్ల భారత జనాభాలో కనీసం 5 కోట్లమంది ప్రజలైనా కమ్యూనిస్టుపార్టీని అనుసరించడంలేదు. యీవాస్తవాన్ని కాలదన్ని, మత్సరించి, "అధికారంలోకి వస్తున్నాం" అనే కాల్పనిక స్వప్నస్థితిలో దిగజారారంటే వీరి అధికార వ్యామోహం బహిరంగ మవుతున్నదే కాని, వేరు కాదు.

## కమ్యూనిస్టులకు జాతీయ నాయకత్వం లేదు

కేంద్ర కమ్యూనిస్టు కమిటీ "మేము రాజకీయ ఓటమిని పొందాము" అనీ, "అంతకీ పోటీపెట్టి కాంగ్రెసేతర ఐక్యసంఘటనకు మారుగా కమ్యూనిస్టు వ్యతిరేక ఐక్య సంఘటనకు అవకాశం యిచ్చాము" అనీ అంగీకరించడం కొంత నయం. కాని అంతమాత్రాన కమ్యూనిస్టునాయకత్వం విజ్ఞతాయుతమైందని కాని, కమ్యూనిస్టులకు జాతీయ నాయకత్వముందని గాని చెప్పజాలము. రాజకీయ విజ్ఞానం ప్రదర్శించలేక తప్పటడుగులను, కార్యక్రమాన్ని ప్రకటిపెట్టి, తప్పుత్రోవపట్టి, చెడు ఫలితాలతో పార్టీ సభ్యులను ప్రజలను బాధించి, పిమ్మట ఆ తప్పిదాలకుగల కారణాలు తామేమి చేశాం అని చెప్పి సమాచారాలను పోగొట్టడం ఒక అలవాటుగా పెంపొందించుకున్న కమ్యూనిస్టుపార్టీకి, దాని నాయకుల దర్శకత్వం పార్టీ సభ్యులా, సానుభూతి పరులు గుడ్డిగా తలవంచవలసిందేనా?


# పక్షవాతమునకు

**PARALYSIS CURE** (REGD)

( Trade Mark No. 154754 )

మామందు అమోఘంగాపనిజేస్తుంది. అవ్యాధి నుండి మిమ్ములవిముక్తిచేస్తుంది. దిగులుపడవలదు. వారం మందు రూ. 8-12-0 లు.

బొమ్మా జితేంద్రి

(బొమ్మా కేశవులు కుమారుడు)

నెల్లూరు


**నెల్లూరు డి॥ మం॥ కోర్టులో**

O. S. 555 of 49. E. P. 384 of 54.

గుండ్లపల్లి రంగయ్యనాయుడు శెట్టి—డిక్రీహోల్డరు.

గుంశెట్టి కోటయ్యశెట్టి (బరిణ) —ప్రతివాది.

— యీలాం ప్రకటన —

యీ క్రింద వ్రాసిన ఆస్తులు పెద్దాగాల వాఖలా స్థిరాస్తిని డిక్రీదారుకు నెల్లూరు జిల్లాకోర్టువద్ద 13-6-1955 తేదీన యీలాము వేయబడును.

—: షెడ్యూలు :—

మా కొత్తూరు మజరా పల్ రిజిస్ట్రేషనులో చేరిన కృష్ణా పట్టణం గ్రామమందు:-

నె 40 వ పట్టా సర్వే నె 199-A కు ఎ 3-33

సర్వే నె 618-B కు ఎ 2-33

—మొత్తం: ఎ 5-66

సర్కారు మతిపాటు రూ. 5650/- లు.

—జి. వి. సుబ్రహ్మణ్యం,

డిక్రీహోల్డరు అడ్వకేట్.


నమస్తె

నేత్ర శిరోరోగములకు

**భృంగామలక తైలం**

★

పక్షవాతము - రక్తవాతము

కీళ్లనొప్పులు మున్నగు

వాతవ్యాధులకు

**క్షీరబల**

★

రక్తపోటు - నిద్రాభంగం

శిరోభ్రమ - మనోదౌర్బల్యములకు

**మహాత్రిఫలాది తైలం**

★ ★ ★

డాక్టర్

**సి. రామయ్యంగారు**

కల్పాశ్రమము

నెల్లూరు

స్థాపితము 1920 సంవత్సరము

**కుష్ఠు-బొల్లి**

సమస్తచర్మ వ్యాధులకుగ్యారంటీచికిత్స

కేటాగు.సలహ.ఉచితము

రెడ్డి అండ్ కో.(రిజిష్టర్డు)

H.O.గోపాలపురం — తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచి: కాపువీధి - నెల్లూరు.

స్త్రీల ఆరోగ్యమునకు

పండిత డి.గోపాలాచార్యులవారి

**అరుణ**

గర్భాశయ రోగనివారిణి



స్త్రీల ముట్టు దోషము లను పోగొట్టి సత్సంతానమును కలుగజేయును

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్

త్యాగరాయనగర్,.... మద్రాసు

## ఆంధ్ర మంత్రివర్గానికి సూచనలు

# వెంటనే ఇనాములరద్దుబిల్లును ప్రవేశ పెట్టవలెను

స్వదేశ సంస్థానములు 562 రద్దయినవి. భారతదేశంలో సుమారు 80 [illegible] రద్దయినవి. మద్రాసు రాష్ట్రంలో 2810 ఎస్టేట్లు, దాదాపు 3500 ఎస్టేటు గ్రామాలు రద్దయినవి. [illegible] 1936 సం|| [illegible]

[illegible]

### ఉచిత విద్య

[illegible]

### మద్యనిషేధం

[illegible]

### స్పీకర్ నల్లపాటి:

(మొదటిపేజీ కొరవ)

[illegible]

* * *

[illegible]

* * *

[illegible]

### పాకిస్థాన్

(మొదటి పేజీ కొరవ)

[illegible]

---

నర్సారావుపేట డి॥ ము॥ కోర్టులో

[illegible] S. C. O. S. 175 of 53

E. P. 501 of 54. E. A. 54 of 55.

[illegible] 21-4-55 [illegible]

—యస్ వెంకటేశ్వర్లు, వాదిఅడ్వకేట్.

---


## అమ్మాయి - అబ్బాయి

అతికినట్లు ఉండాలంటే

అలంకారంలోనే ఉన్నది!

* * * * * * *

**అందుకు మేము చేసినకృషి ఫలించింది!**

| పురుషులకు | స్త్రీలకు |
|---|---|
| ఇండియన్, జపాన్, పనామాట్వీడ్ | జెంబర్ జార్జెట్. ఇంగ్లీషు పుల్ వాయిల్ |
| ఇంగ్లీషు, జర్మను, ట్వీడ్ | రంగులో - తెలుపులో |
| షార్కస్కిన్ సూటింగులు | బ్రోకేటు, జార్జెటు ఎంబోజ్, |
| ఇంగ్లీషు షర్టింగులు | ఎంబోజ్ ఆర్గండి, జపాన్ స్విస్ ఆర్గండు |
| కెనెబా సూటింగులు | ఫ్యాన్సీ వెల్వెట్ - ప్లవర్సు - సాదా |
| జపాను, చైనా సిల్కులు | నిపాన్, జార్జెటు ప్రింటుచీరెలు |
| బెడ్ హెల్డాలు, | లక్నో, బెనారస్ బ్రోకేటుచీరెలు |
| లెదర్ సూట్ కేసులు | మైసూరు. చైనా, రగ్ జార్జెటు చీరెలు |

ఇంకా ఎన్నో పేర్లున్నవి - రకాలున్నవి - శ్రమపడితెచ్చాము

దయచేసి రాండి - చూడండి.

## రాయవరపు శంకరయ్య & సన్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.